Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 245 విశాఖపట్నం, 14 జూలై 2024 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00



హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం


## అధికారంలోకి వచ్చేశామనే అలసత్వాన్ని నేతలు వీడాలి



అమరావతి: అధికారంలోకి వచ్చేశామనే అలసత్వాన్ని నేతలు వీడాలని సీఎం చంద్రబాబు సూచించారు. తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ముఖ్య నేతలతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. "మంత్రులు కూడా పార్టీ కార్యాలయానికి తరచూ రావడం సేవగా భావించాలి. రోజూ ఇద్దరు మంత్రులైనా వచ్చి కార్యకర్తలకు అందుబాటులో ఉండాలి. వారిని పార్టీ కార్యాలయానికి తీసుకొచ్చే బాధ్యత జోనల్ ఇన్‌ఛార్జులదే. వినతులు స్వీకరించి వాటి పరిష్కారాన్ని మంత్రులంతా బాధ్యతగా తీసుకోవాలి. వినతుల స్వీకరణకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలి. ప్రత్యేక వ్యవస్థతో పాటు ప్రత్యేక కమిటీ కూడా ఏర్పాటు చేస్తా. పార్టీ నేతలెవరూ వ్యక్తిగత దాడులు, కక్ష సాధింపులకు దిగొద్దు. వైకాపా చేసిన తప్పులే మనం చేస్తే.. వారికీ మనకు తేడా ఉండదు. తప్పు చేసిన వారిని చట్టపరంగానే శిక్షిద్దాం" అని చంద్రబాబు తెలిపారు.

గత ఐదేళ్లుగా తెదేపా కార్యకర్తలపై నమోదైన అక్రమ కేసులను సీఎం చంద్రబాబు ఆరా తీశారు. చట్టపరంగానే వారికి ఎలా విముక్తి కలిగించాలన్న దానిపై చర్చించారు. తమ పరిధిలో నమోదైన కేసుల వివరాలు నియోజకవర్గ ఇన్‌ఛార్జులు పంపాలని ఆదేశించారు. కేసులు పెట్టినా సక్రమంగా వ్యవహరించని అధికారుల వివరాలు ఇవ్వాలని కోరారు. సమర్థులందరికీ నామినేటెడ్ పదవులు దక్కుతాయని చంద్రబాబు తెలిపారు.

## విశాఖ ఫిషింగ్ హార్బర్ ఆధునీకరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హరేందర్ ప్రసాద్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 170 కోట్ల రూపాయల కేంద్ర ప్రభుత్వ నిధులతో విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ లో జరుగుతున్నటువంటి ఆధునీకరణ పనులను నూతన విశాఖ జిల్లా కలెక్టర్ హరేందర్ ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా మోడ్రన్ ఫిష్ మార్కెట్ నందు మంచినీటి సదుపాయం 11వ నెంబర్ వరకు నంబర్ జెట్టి వరకు త్రాగునీటి వసతి కల్పించాలని విశాఖ పోర్టు , జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. ఫిషింగ్ హార్బర్ లోనే మరమ్మత్తులు చేసుకోవడానికి సరైన సదుపాయం లేదని డ్రై డాక్ లో ఉన్నటువంటి ట్రాలీలను రిపేర్ చేపించాలని, హార్బర్లో ప్రమాదాలు, అవసరాలకు అనుగుణంగా క్రేన్ సదుపాయం కల్పించాలని జిల్లా కలెక్టర్ నరేంద్ర ప్రసాద్ దృష్టికి అసోసియేషన్

(మిగతా 2లో)

## ముంబయిలో బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ తో నారా లోకేశ్, బ్రాహ్మణి సమావేశం



అనంత్ అంబానీ వివాహ వేడుక కోసం ఏపీ మంత్రి నారా లోకేశ్ సతీసమేతంగా ముంబయి విచ్చేశారు. ఇదే పెళ్లి వేడుకకు వచ్చిన బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌ను నారా లోకేశ్, బ్రాహ్మణి దంపతులు కలిశారు.

పరిపాలన, విద్య, ఆరోగ్యం, రాజకీయ రంగాల్లో ఏఐ సాంకేతికత వినియోగం, తదితర అంశాలపై చర్చించారు. వివిధ రంగాల్లో ఏఐ వినియోగం ద్వారా ఆదాయ సృష్టిపై అవకాశాల గురించి మాట్లాడుకున్నారు.

ఈ సందర్భంగా లోకేశ్ స్పందిస్తూ.... టోనీ బ్లెయిర్ తో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ చేంజ్

(మిగతా 2లో)

## ఆ ప్రభుత్వంలో అలా, చంద్రబాబు సారధ్యంలో ఇలా : ఎన్వీ రమణ..!



అమరావతి నగరంలో నూతన ఆధ్యాత్మిక ఒరవడికి శ్రీకారం చుట్టటం శుభసంకేతమని సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ పేర్కొన్నారు. సమాజంలో ఆధ్యాత్మికతతో పాటు సంస్కృతి, ఆచార వ్యవహారాలను కాపాడటం ఎంతో ముఖ్యమని ఎన్వీ రమణ పేర్కొన్నారు. ఇందులో ఇస్కాన్ సంస్థ ముందుండటంతో పాటు ఎంతోమందికి అన్నదానం కూడా చేస్తోందన్నారు. సీఎం చంద్రబాబుతో కలిసి జస్టిస్ ఎన్వీ రమణ హరే కృష్ణ గోకుల్ క్షేత్రం సందర్శించారు.

దేవాలయాల్లో కూడా రాజకీయాలు చొరబడి, ఆలయాలు నిర్మించకుండా చేసిన ప్రభుత్వాలను మనం చూశామన్నారు. దేవుడు ఉన్నాడు కాబట్టే ఎన్నో అవరాధాలు అధిగమించి గోకుల క్షేత్రం నిర్మాణానికి చంద్రబాబు సారధ్యంలో మార్గం సుగమమైందన్నారు. సమాజంలో ఆధ్యాత్మికతతో పాటు సంస్కృతి, ఆచార వ్యవహారాలను కాపాడటం ఎంతో ముఖ్యమన్నారు. ఇందులో ఇస్కాన్ సంస్థ ముందుండటంతో పాటు ఎంతోమందికి అన్నదానం కూడా చేస్తోందన్నారు.

రానున్న రోజుల్లో అన్నా క్యాంటీన్లను సీఎం చంద్రబాబు ప్రభుత్వం తిరిగి పునరుద్ధరించుడటం శుభపరిణామమని ఎన్వీ రమణ పేర్కొన్నారు. అక్షయపాత్ర ద్వారా గతంలో అన్న క్యాంటీన్లకు ఇస్కాన్ సంస్థ ఎంతో తోడ్పాటునిచ్చిందన్నారు.

ఎవరూ అర్ధాకలితో ఉండకూడదనే లక్ష్యంతో ఇస్కాన్ సంస్థ ఎంతోమందికి

(మిగతా 2లో)

## భక్తులకు కనువిందు చేస్తున్న జగన్నాధుడు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): లోకానికి వెలుగులు ప్రసాదించే ఆ జగన్నాధస్వామి తన దివ్య అవతారాలతో భక్తులు కు కనువిందు చేస్తున్నారు. ఇక అవతారాల్లో ఒకటైన వామనా వతారంలో జగన్నాధ స్వామి ని దర్శించుకున్న లక్షలాది మంది భక్తులు పరవశించి పోయారు. దక్షిణ నియోజకవర్గం పరిధి 35 వార్డు టర్నర్ సత్రం కళ్యాణ మండపంలో జరుగుతున్న శ్రీ జగ న్నాథ స్వామి వారి రథ యాత్రలో భాగంగా శునివారం శ్రీ స్వామి వారు వామనా వతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. తెల్లవారు జామునుండే స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులు దీరారు. సాలిపేట వరకు క్యూ లైన్లు చేరుకున్నాయి. శనివారం కావడంతో స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు పోటీ పడ్డారు. మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. శ్రీ జగన్నాథ స్వామి వారి దేవస్థానం ఫెస్టివల్ ఆఫీసర్, దేవదాయ శాఖ సహాయ కమీషనర్ కె.శిరీష, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టి.రాజగోపాల్ రెడ్డిల పర్యవేక్షణలో ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శ్రీ ఎంబరుమన్నార్ స్వామి, కోదండ రామ స్వామి దేవస్థానంల ఈఓ నీలిమ, శ్రీ కరకచెట్టు పోలమాంబ అమ్మవారి దేవస్థానం ఈఓ కె.గాయత్రి, శ్రీ ఎరుకుమాంబ అమ్మవారి దేవస్థానం ఈఓ రమాబాయిలు రథోత్సవంలో పాల్గొని భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించారు.

## సమర్ధ అధికారికి కీలక బాధ్యతలు



విజయవాడ, (విశాఖ సమాచారమ్): సీనియర్ ఐఎఎస్ అధికారి ముఖేష్ కుమార్ మీనా అబ్కారీ, గనుల శాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిగా గురుతర బాధ్యతలలో ఉన్న మీనాను కేంద్ర ఎన్నికల సంఘం రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయగా, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కీలక బాధ్యతలు అప్పటిస్తూ జిఓ ఎంఎస్ నెంబర్ 1250 జారీ చేసింది. 1998 ఐఎఎస్ బ్యాచ్ కు చెందిన మీనా అత్యంత సమర్ధుడైన అధికారిగా గుర్తింపు పొందారు. తనకు అప్పగించిన ఏ బాధ్యతనైనా నిపుణతతో నిర్వర్తిస్తారనే పేరుంది. ప్రత్యేకించి 2024 సార్వత్రిక ఎన్నికల వేళ ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ప్రధాన అధికారిగా మీనా అందించిన సేవలను రాష్ట్ర ప్రజలు మరిచిపోలేరు. ఎన్నికల ప్రశాంతంగా జరుగుతాయా అన్న చర్చకు ముగింపు పలుకుతూ పోలింగ్ ప్రక్రియను ముగించారు. హింసకు తావివ్వకుండా, రీపోలింగ్ వంటి పరిస్థితులు సైతం ఎదురుకాకుండా గట్టి చర్యలు తీసుకుని శాంతి యుతంగా ఆ ప్రకియను పూర్తి చేయించారు. మునుపెన్నడూ లేని విధంగా అత్యధిక పోలింగ్ శాతాన్ని సాధించి ప్రజాస్వామ్య పునాదులను పటిష్టపరచటం లో తనదైన భూమికను పోషించారు. వివిధ రాజకీయ పక్షాలు తమ స్వలాభం కోసం ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించేందుకు చేసిన దుశ్చర్యలను ఉక్కుపాదంతో అణిచివేసి నియమబద్ధ ఎన్నికలకు మార్గం చూపారు. మధ్యం, నగదు, బహుమతుల పంపిణీకి అడ్డుకట్ట వేసి ఓటు హక్కు సద్వినియోగం అయ్యేలా చేపట్టిన చర్యలు విమర్శకుల ప్రశంసలు అందుకున్నాయి.

**వ్యవస్థలను గాడిలో పెట్టటం కత్తిమీద సామే**

గనులు, ఎక్సైజ్ శాఖను అడ్డం పెట్టుకుని గత ప్రభుత్వం చేసిన అక్రమాలు అన్ని ఇన్ని కావు. నిబంధనలకు విరుద్ధంగా సహజ వనరుల దోపిడితో రాష్ట్రాన్ని బ్రస్టు పట్టించారు. ఈ అవినీతి వ్యవహారాలను చంద్రబాబు నాయిడు నేతృత్వంలోని ప్రస్తుత ప్రభుత్వం సీరియస్ గానే తీసుకుంది. ఫలితంగా గత

(మిగతా 2లో)

## కార్పొరేట్ మేనేజ్‌మెంట్ "ఇన్నోవేటివ్ లీడర్‌షిప్ ఎక్సలెన్స్ అవార్డు" అందుకున్న ఎం. ప్రసన్న కుమార్



చెన్నై, (విశాఖ సమాచారమ్): జూలై 11, 12 తేదీల్లో భువనేశ్వర్‌లో జరిగిన 24వ వార్షిక జియోమినెటెక్ ఇంటర్నేషనల్ సింపోజియం సందర్భంగా ఎన్ఎల్‌సి ఇండియా లిమిటెడ్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఎం.ప్రసన్న కుమార్‌కి 2023-24 'బెస్ట్ సీఈఓ కార్పొరేట్ మేనేజ్‌మెంట్ ఇన్నోవేటివ్ లీడర్‌షిప్ ఎక్సలెన్స్' అవార్డును అందించారు.

ఎం. ప్రసన్న కుమార్, మెకానికల్ ఇంజనీరింగ్‌లో గోల్డ్ మెడలిస్ట్ మరియు నాలుగు విభాగాలలో ఎంబిఎ పూర్తి చేశారు. వివిధ కార్యక్రమాల ద్వారా పరిశ్రమలలో కంపెనీ పరంగా సానుకూల దృక్పథాన్ని సృష్టించారు. ఆయన నాయకత్వంలో కంపెనీ మైన్స్‌లో భూ సేకరణ & సుస్థిరత కార్యక్రమాలలో పురోగతిని సాధించింది. ఈ రకమైన మొదటి చొరవగా, ఎన్ఎల్‌సిఐఎల్ 50 ఎండబ్ల్యూ సోలార్ పివి పవర్ ప్రాజెక్ట్‌ను నైవేలిలోని మైనింగ్ అవుట్ ల్యాండ్‌లో ఏర్పాటు చేస్తోంది. ఈ ప్రాజెక్ట్ గ్రీన్ రెన్యూవబుల్ ఎనర్జీ పవర్ ద్వారా గని ఇంధన అవసరాలను తీర్చడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఎఫ్‌వై 2023-24లో, కంపెనీ 36 ఎం.టి. అత్యధిక బొగ్గు మరియు లిగ్నైట్ ఉత్పత్తిని సాధించింది. బొగ్గు మంత్రిత్వ శాఖ యొక్క రేటింగ్ పథకం కింద కంపెనీ తమ గనులకు 13 ఫైవ్ స్టార్ రేటింగ్‌లను పొందింది. బొగ్గు మంత్రిత్వ శాఖ నిర్వహించిన వాణిజ్య బొగ్గు బ్లాకుల వేలంలో కంపెనీ నార్త్ దాదు (పశ్చిమ భాగం) మైన్ మరియు మచ్చకట (రివైజ్డ్) మైన్‌లను కూడా గెలుచుకుంది. ప్రస్తుత 50 ఎంటిపిఏ స్థాయి నుండి 2030 నాటికి 100 ఎంటిపిఏ మైనింగ్ సామర్థ్యాన్ని చేరుకోవాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది.

శ్రీ ఎం. ప్రసన్నకుమార్ నేతృత్వంలో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడంలో సంస్థ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతోంది. విజయాలను గుర్తిస్తూ, 11 జూలై 2024న భువనేశ్వర్‌లో ఏర్పాటు చేసిన వేడుకలో ఆయనకి బెస్ట్ సీఈఓ కార్పొరేట్ మేనేజ్‌మెంట్ ఇన్నోవేటివ్ లీడర్‌షిప్ ఎక్సలెన్స్ అవార్డు ప్రదానం చేయబడింది. ఈ కార్యక్రమానికి బొగ్గు కంపెనీలకు చెందిన వివిధ ఉన్నతాధికారులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

శ్రీ. ప్రసన్న కుమార్ మోటుపల్లి ఈ అవార్డును ఎన్ఎల్‌సిఐఎల్ బృందం వారి అద్భుతమైన మరియు నిబద్ధతతో పని చేసినందుకు అంకితం చేశారు మరియు దేశ ఇంధన భద్రత కోసం అదే విధంగా కొనసాగించాలని ఆకాంక్షించారు.

## పెందుర్తి చోరీ కేసు నిందితులు అరెస్ట్




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వెస్ట్ సబ్ డివిజన్ పరిధిలో ఒక చోరీ కేసు చేదించామని డి సి పి (క్రైమ్) పి.వెంకట రత్నం తెలిపారు. ఆమె శనివారం నగర పోలీసు కార్యాలయం వద్ద జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అంతరాష్ట్ర నిందితుడు గెద్దెల శ్రీనివాస రెడ్డి (53) విశాలాక్షి నగర్ సహా కొన్ని ప్రాంతాల్లో ఏడు నేరాలు చేశాడు అని తెలిపారు. ఇతను 2022 లో ఒక బైకు చోరీ, చేశారు. కొన్ని కేసుల్లో 13 నెలలు జైలు శిక్ష అనుభవించాడు. ఇతను గతంలో గాజువాక దరి మింది లో నివాసం వుండే వాడు.

అప్పుడు నాలుగు కేసుల్లో శిక్ష పడింది. ఇతను 2023 లో జైలు నుంచి విడుదల అయ్యాడు. ఇతను తెలంగాణ రాష్ట్రం యాదాద్రి జిల్లా భువన గిరిలో నివాసం వుంటున్నాడు.

జైలులో సాయితో స్నేహం చేసి నేరాలు చేస్తున్నాడు.

ప్రహ్లాద పురం లో ఒక ప్రొఫెసర్ తీర్థ యాత్రలు వెళ్లి వచ్చాక ఇంట్లో దోపిడీ జరిగిందని ఫిర్యాదు అందింది. 403 గ్రాముల బంగారం 2620 గ్రాముల వెండి చోరీ జరిగింది అని కేసు నమోదు చేశారు.

నిందితులు నుంచి 235 గ్రాముల బంగారం, 1935 గ్రాముల వెండి బైకు రికవరీ చేశాం. నిందితుని స్వంత ఊరు గుంటూరు. హైదరాబాద్ వెళ్లి క్లీనర్ వంటి ఉద్యోగాలు చేసే వాడు. ఇతను మీద మొత్తం 17 కేసులు గతంలో వున్నాయి. గెద్దెల శ్రీనివాస రెడ్డి (53)కి జైలులో సాయి కుమార్ తో పరిచయం జరిగింది. ఇద్దరు కలిసి నేరాలు చేశారు. మింది లో ఇతనికి దేవితో పరిచయం జరిగింది. కొంత సొత్తు ను దేవి వద్ద, రికవరి చేశాం అన్నారు. కాగా, పెందుర్తిలో మొత్తం నలుగురిని అరెస్ట్ చేశాము అన్నారు. మీడియా సమావేశంలో వెస్ట్ ఎసిపి (క్రైమ్ )సీ హెచ్. శ్యామల రావు, వెస్ట్ క్రైమ్ సీ ఐ ఎన్ శ్రీనివాస రావు, పెందుర్తి క్రైమ్ ఎస్ ఐ రుక్మాంధ రావు, హెచ్ సి నాగ రాజు, పీ సీ జీ. శివ కృష్ణ, పీ సి పైడి రాజు పాల్గొన్నారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### విశాఖ ఫిషింగ్ హార్బర్ ఆధునీకరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హరేందర్ ప్రసాద్

అధ్యక్షుడు జానకిరామ్ తీసుకొని వెళ్లారు. ట్రాఫిక్ సమస్య హార్బర్ లో అధికంగా ఉందని ట్రాఫిక్ పోలీసులు సహకారంతో ఆటోలను ఫిషింగ్ హార్బర్లోకి రాకుండా నిరోధించాలని, అనవసరంగా పేరుకుపోయినటువంటి వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని, మత్స్య వ్యర్థాలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరగా జీవీఎంసీ అధికారులను వేస్ట్ మేనేజ్మెంట్ ఫెసిలిటీ కొరకు అవసరమైన డస్ట్ బిన్లు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వ్యర్థాలు హార్బర్ లో లేకుండా చూడాలని జీవీఎంసీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఫిషింగ్ హార్బర్ లో జరుగుతున్నటువంటి ఆధునీకరణ పనులను విశాఖ పోర్ట్ అథారిటీ చీఫ్ ఇంజనీర్ వికాస్ జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ కు వివరించారు. చేపలు వేలంకేంద్రం షెడ్డు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గారిని కోరగా రెండు నెలల కాలం లో పూర్తిస్థాయిలో చేపలు విక్రయ వేలం కేంద్రం ను అందుబాటులోకి వినియోగంలో తీసుకొని వస్తామని పోర్ట్ అధికారులు, జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జేడీ విజయకృష్ణ, జీవీఎంసీ వాటర్ సప్లై రవి, విశాఖ పోర్టు అథారిటీ ఈ ఈ అరుణ్ కుమార్, జే.ఇ.విశ్వనాథ్. వాటర్ సప్లై ఇ ఇ శేఖర్, ఎఫ్ డి ఓ ఆశాజ్యోతి, డాల్ఫిన్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతపల్లి వీర్రాజు, కార్యదర్శి వలిశెట్టి చిన్న, సూరాడ సత్తిబాబు, గుంటు దానయ్య తదితరులు పాల్గొన్నారు.

### ముంబయిలో బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ తో నారా లోకేశ్, బ్రాహ్మణి సమావేశం

ద్వారా ఉమ్మడి అజెండాతో ముందుకు వెళతామని తెలిపారు. ఆదాయం పెంచే మార్గాలపై బ్లెయిర్ సూచనల ను అధ్యయనం చేస్తామని నారా లోకేశ్ పేర్కొన్నారు. ఎంతో విలువైన సూచనలు చేసిన టోనీ బ్లెయిర్ కు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని వెల్లడించారు.

### ఆ ప్రభుత్వంలో అలా, చంద్రబాబు సారధ్యంలో ఇలా : ఎన్వీ రమణ..!

అక్షయపాత్ర ద్వారా అన్నదానం చేస్తోందన్నారు. దేవుడు ఉన్నాడు కాబట్టే ఎన్నో అవరాధాలు అధిగమించి గోకుల క్షేత్రం నిర్మాణానికి చంద్రబాబు సారథ్యంలో మార్గం సుగమమైందని ఎన్వీ రమణ అన్నారు.

### సమర్ధ అధికారికి కీలక బాధ్యతలు

పాలకుల కుట్రలను వెలికి తీసే బాధ్యత కూడా మీనా పైనే ఉంది. రాష్ట్ర ప్రజలకు ఇసుకను దూరం చేసి, నిర్మాణ రంగాన్ని అతాకుతలం చేసిన నాటి పాలకుల అకృత్యాలను బహిరంగ పరిచి రాష్ట్ర ప్రజల ముందు దోషులుగా నిలబెట్ట వలసి ఉంది. మద్యం విషయంలో జరిగిన కుంభకోణా లకు అంతే లేదు. ప్రజలు ప్రాణాలను హరించేలా నాణ్యతా రహిత బ్రాండ్లను ప్రవేశపెట్టి వేల కోట్లు వెనకేసుకున్న నాటి పెద్దల భాగోతం బహిరంగ వరచవలసి ఉంది. ఇలా దిగజారిన వ్యవస్థలను గాడిలో పెట్టవలసిన అతి పెద్ద బాధ్యత ఇప్పుడు ముఖేష్ కుమార్ మీనా పై పడింది.

**రాజ్ భవన్ తొలి కార్యదర్శిగా పటిష్టమైన వ్యవస్థ రూపకల్పన**

రాష్ట్ర విభజన అనంతరం కొద్ది నెలల వ్యవధిలోనే అత్యంత కీలకమైన రాజ్ భవన్ కార్యదర్శిగా నియమితులయ్యారు. నూతన రాజ్ భవన్ వ్యవస్థకు అంకురార్పణ చేసి, అతితక్కువ కాలంలోనే దానికి ఒక సమర్ధ రూపును తీసుకువచ్చారు. సున్నా నుండి సమున్నత స్థాయికి రాజ్ భవన్ తీసుకువెళ్లారు. రాష్ట్ర తొలి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ప్రశంసలు అందుకున్నారు. అత్యాధునిక సాంకేతికత ఆలంబనగా రాజ్ భవన్ కార్యకలాపాలు జరిగేలా స్పష్టమైన ప్రణాళికలు అమలు చేసి ఆ వ్యవస్థ ప్రతిష్టను ఇనుమడింప చేసారు. 2019 ఎన్నికల ఫలితాల తుదుపరి తొలుత సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన ముఖేష్ కుమార్ మీనా గిరిజనుల సంక్షేమం విషయంలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలు వారి అభివృద్ధికి బాటలు వేసాయి. ఆర్ఓఆర్ యాక్టు అమలు విషయంలో పారదర్శకంగా, సమర్థవంతంగా వ్యవహరించారు.

**పర్యాటక రంగాన్ని పరుగులు పెట్టించిన మీనా**

పర్యాటక, భాషా, సాంస్కృతిక, పురావస్తు శాఖ కార్యదర్శిగా మీనా అద్భుతాలు సృష్టించారనే చెప్పాలి. నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలతో అవాంతరాలను అధికమిస్తూ రాష్ట్రాన్ని పర్యాటకాంధ్రగా రూపుదిద్దే ప్రయత్నంలో విజయం సాధించారు. మీనా రెండు సంవత్సరాల పదవీ కాలంలో జాతీయ, అంతర్జాతీయ సంస్థలు, కేంద్ర ప్రభుత్వం నుండి 36 అవార్డులు పర్యాటక శాఖను వరించాయి. వరుసగా రెండు సార్లు కేంద్ర ప్రభుత్వం నుండి సమీకృత పర్యాటక అభివృద్ధి సాధించిన రాష్ట్రంగా ఎపిని నిలపటం సాధారణ విషయం కాదు. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన "ఎఫ్1హెచ్20" పవర్ బోట్ రేసింగ్, బెలూన్ ఫెస్టివల్ వంటివి ఆంధ్రప్రదేశ్‌కు అంతర్జాతీయ పర్యాటక పటంపై సుస్థిర స్థానాన్ని కల్పించాయి. ప్రసాద్, స్వదేశీ దర్శన్, సాగరమాల వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా రాష్ట్రానికి అత్యధికంగా నిధులు విడుదల చేయించిన ముఖేష్ కుమార్ మీనా, అయా పనులను సైతం నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయించి మన్ననలు అందుకున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల సమయంతో సహా రెండు పర్యాయాలు అబ్కారీ కమీషనర్‌గా విధులు నిర్వహించిన మీనా అత్యంత ప్రతిభావంతమైన అధికారిగా పేరు గడించారు. అక్రమమద్యానికి అడ్డుకట్ట వేస్తూ జాతీయ స్థాయిలో ఖ్యాతి గడించి అప్పట్లో ఎన్నికల కమీషన్ అభినందనలు అందుకున్నారు.

తన సర్వీసులో విభిన్న పదవులను అలంకరించిన మీనా తనదైన శైలిలో పనిచేసి ప్రజల మన్ననలు అందుకున్నారు. తన పదవీ కాలంలో నెల్లూరు, విశాఖపట్నంలలో అసిస్టెంట్ కలెక్టర్, ఐటిడిఎ పిఓ, కర్నూలు జాయింట్ కలెక్టర్, ప్రకాశం, కర్నూలు కలెక్టర్, సిఎస్ ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్, విశాఖపట్నం నగర పాలక సంస్థ కమీషనర్, క్రీడాభివృద్ధి సంస్థ ఎండి, ఖనిజాభివృద్ధి సంస్థ ఎండి, రాష్ట్ర విభజన వంటి అత్యంత కీలక సమయంలో హైదరాబాద్ కలెక్టర్, జిఎడి కార్యదర్శి పదవులలో మీనా రాణించారు. పరిశ్రమలు (ఆహార శుద్ధి), అర్థిక (వాణిజ్య పన్నులు), చేనేత జౌళి శాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. సమర్థుడు, సౌమ్యునిగా పేరున్న మీనాకు ప్రభుత్వం ఇప్పుడు అందించిన బాధ్యతలు కత్తి మీద సామే అని చెప్పాలి.

## ఒరిస్సాలో ఘోర రోడ్డు ప్రమాదం.. తీర్థయాత్రకు వెళ్లిన పాతబస్తీవాసుల దుర్మరణం..!



ఒరిస్సాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో హైదరాబాద్‌కు చెందిన ముగ్గురు వ్యక్తులు దర్మరణం పాలయ్యారు. పాతబస్తీ నుంచి ప్రయివేట్ ట్రావెల్స్ బస్సులో తీర్థయాత్రకు వెళ్లి అనంత లోకాలకు పయనమయ్యారు. శనివారం తెల్లవారుజామున ఆగి ఉన్న ట్రక్కును ట్రావెల్ బస్సు వేగంగా ఢీ కొట్టింది. దీంతో డ్రైవర్ ఉదయ్ సింగ్ తోపాటు మరో ఇద్దరు మృతి చెందారు. ఈ విషాద ఘటన బెత్నోనటి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. మరో 20మంది తీవ్రంగా గాయపడ్డారు.

క్షతగాత్రులను బెత్నోనటి మెడికల్ ఆసుపత్రికి తరలించారు. హైదరాబాద్ పాతబస్తీ ఉప్పుగూడ కు చెందిన ఉదయ్ సింగ్ ఠాకూర్ (53) వృత్తిరీత్యా డ్రైవర్, ట్రావెల్ ఏజెంట్. ఉదయ్ సింగ్ తీర్థ యాత్ర ట్రిప్‌లు తీస్తుంటాడు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ పాతబస్తీ ఉప్పుగూడతోపాటు ఇతర ప్రాంతాలకు చెందిన మరో 23 మందితో కలిసి నార్త్ ఇండియా టూర్‌కి ప్లాన్ చేశాడు. ఇందులో భాగంగానే 12 రోజుల నుంచి 15 రోజుల పాటు జరిగే యాత్రలో ఉప్పుగూడ శివాజీ నగర్ కు చెందిన నిత్యశ్రీ ట్రావెల్స్‌కు చెందిన 22 సీటర్ ఎస్ఎంఎల్ బస్సు డ్రైవర్ మల్లేష్ అనే వ్యక్తి తో ఒప్పందం కుదుర్చుకున్నాడు.

జూలై 8 వ తేదీన పాతబస్తీ ఉప్పుగూడ నుంచి ఉదయ్ సింగ్ అతని భార్య విజయ, కూతురు స్రవంతి, కుమారుడు వినీత్ లతోపాటు మరో 19 మందితో కలిసి నార్త్ ట్రిప్ కు బయలు దేరారు. తెలంగాణ రాష్ట్రం మీదుగా ఆంధ్రప్రదేశ్ దిశగా మధ్యలో ఉన్న పుణ్య క్షేత్రాలను చూసుకుంటూ ఈ నెల 12 వ తేదీన పూరి జగన్నాథ్ దేవాలయంకు చేరుకున్నారు. ఒరిస్సా లోని బాలాపూర్ మీదుగా బీహార్ కు వెళ్తున్న క్రమంలో మయూరభంజ్ జిల్లా బెత్నోనటి పోలీస్ స్టేషన్ పరిధిలో బుడి కమర్ చక్ ప్రాంతంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.

ఆగి ఉన్న ట్రక్ ను బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఉదయ్ సింగ్ తోపాటు ఒకే కుటుంబానికి చెందిన అన్న ఉప్పలయ్య (70), చెల్లెలు క్రాంతి భాయ్ (62) అక్కడికక్కడే మృతి చెందారు. డ్రైవర్ మల్లేష్ కు కాలు విరగడంతోపాటు తీవ్ర గాయాలు అయ్యాయి. మరో 20 మందికి కూడా తీవ్ర గాయాలు అయినట్లు క్షతగాత్రుల బంధువులు తెలిపారు. గాయపడిన వారిని బెత్నోనటి మెడికల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు ను సన్మానించిన చోడవరం ప్రెస్ క్లబ్ ప్రతినిధులు



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం లో కూటమి అభ్యర్థిగా అఖండ మెజారిటీ తో గెలిచి చరిత్ర సృష్టించిన స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు ను ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ చోడవరం ప్రెస్ క్లబ్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే ను సన్మానించారు.

అనంతరం జర్నలిస్ట్ లను గత ప్రభుత్వం మభ్య పెట్టి మోసం చేసిందని , కూటమి ప్రభుత్వం లో అయినా జర్నలిస్ట్ లకు న్యాయం చేయాలని కోరగా.కేఎస్ఎన్ రాజు స్పందిస్తూ కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని చంద్రబాబు నాయుడు గారు జర్నలిస్ట్ ల సంక్షేమం విషయంలో న్యాయం చేస్తారన్నారు...చోడవరం లో అర్హులైన జర్నలిస్ట్ లకు సంక్షేమం విషయంలో ఖచ్చితంగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు...

ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు కు ఈ సందర్భంగా జర్నలిస్ట్ లు కృతజ్ఞతలు తెలిపారు

ఈ కార్యక్రమంలో చోడవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వంటాకు జగదీష్ బాబు,ఉపాధ్యక్షుడు ద్వారాపురెడ్డి శ్రీనివాస్,సెక్రెటరీ శ్రీనివాస్, అనంత్, సంతోష్, మూర్తి, నాయుడు తదితరుల జర్నలిస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## పోలీస్ ఫిట్ నెస్ కోసం అనుదీప్ ఫిట్ నెస్ అకాడమీలో చేరాలి




**విజయనగరం:** పోలీసుల్లా దృడంగా తయారవ్వలాంటే అనుదీప్ ఫిట్ నెస్ అకాడమీలో చేరాలని విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అభిప్రాయపడ్డారు. ఇంతటి బిజీ షెడ్యూల్ లోనూ ఆమె అనుదీప్ యాజమాన్యం ఆహ్వానం మేరకు శనివారం జరిగిన ఒక కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సారిపల్లి అనుదీప్ అధ్యక్షతన విజయనగరం జిల్లా వేపాడ మండలం చిన గుడిపాల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ ఇక్కడ కేవలం 90రోజుల్లో వెయిట్ లాస్ అవుతారని, పోలీస్ పరీక్షలకు కావాల్సిన ఫిట్ నెస్ ఇక్కడ దొరుకుతుందని స్పష్టం చేశారు. అంతే కాకుండా ఉత్తమ ఫలితాలు సాధించిన కొంతమందికి మేయర్ చేతుల మీదుగా నగదు బహుమతులు కూడా అందజేశారు. అనుదీప్ ఫిట్ నెస్ అకాడమీలో అందజేస్తున్న శిక్షణ గూర్చి ఆమె ఆరా తీశారు. పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించేందుకు కావాల్సిన శిక్షణలన్నీ ఇక్కడ పొందొచ్చని సారిపల్లి అనుదీప్ ద్వారా తెలుసుకున్నారు.

## ఇంట్లో ఇద్దరు పిల్లలకు అమ్మ ఒడి ఇస్తామని నాడు జగన్ చెప్పలేదా?

తల్లికి వందనం పథకం ఇప్పుడు మూడు పార్టీల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలకు కారణమవుతోంది. వదిన (భారతి)పై కోపమో, అన్న (జగన్)పై కోపమో... కుటుంబ కారణాల వల్లో షర్మిల ఇప్పుడు చంద్రబాబును సపోర్ట్ చేసే కార్యక్రమం షురూ చేశారని వైసీపీ నేత అంబటి రాంబాబు వ్యాఖ్యానించడం తెలిసిందే.




దీనిపై ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల తీవ్రస్థాయిలో స్పందించారు. పచ్చకామెర్ల వాడికి లోకమంతా పచ్చగా కనిపిస్తుం దనే సామెతలా వైసీపీ నేతల తీరు ఉందని విమర్శించారు. సాక్షి పత్రికలో తల్లికి వందనం ఉత్తర్వులపై వచ్చిన వార్తకు చంద్రబాబు సమాధానం చెప్పాలని మేం అడిగితే... బాబుకు కాంగ్రెస్ తోక పార్టీ అని ముడిపెట్టడం మీ అవగాహనా రాహిత్యానికి నిదర్శనం అని షర్మిల ధ్వజమెత్తారు.

"వైసీపీ నేతలకు కళ్లుండి, వినడానికి చెవులుండి, విజ్ఞత కలిగిన వాళ్లే అయితే... మేం చెప్పింది ఏమిటో ఒకటికి పది సార్లు వినాలి. తల్లికి వందనం జీవో.29లో క్లారిటీ లేదని, సాక్షి కథనంపై వివరణ ఇవ్వాలని మేం చంద్రబాబును కోరాం. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికీ పథకం వర్తింపజేయాలని మేం డిమాండ్ చేశాం.

మరి, ఇది కూటమి ప్రభుత్వానికి కొమ్ముకాసినట్టు ఎలా అవుతుంది? మేం నిన్న ప్రెస్ మీట్ పెట్టి నిలదీశాం కాబట్టే... 24 గంటలు గడవకముందే ప్రభుత్వం ప్రజలకు వివరణ ఇచ్చింది. రాష్ట్రంలోని తల్లుల పక్షాన మేం నిలబడితే కాంగ్రెస్ చంద్రబాబుకు తోకపార్టీ ఎలా అవుతుంది?

వైసీపీ నేతలకు బహిరంగ సవాల్. 2019 ఎన్నికల కంటే ముందు జగన్ ఇంట్లో ఇద్దరు బిడ్డలకు ఇస్తామని చెప్పలేదా? ఆ ముక్క పట్టుకుని నేను రాష్ట్రమంతా ప్రచారం చేయలేదా? ఆ మాట మీరు నిలబెట్టుకున్నారా? లేక, నిలువునా మోసం చేశారా అంటే... అది ప్రజలు మీకిచ్చిన తీర్పే చెబుతోంది.

ఆ రోజు నాతో ఊరూరా, ప్రతిచోట ప్రచారం చేయించడం నిజం కాదా? నేను వైసీపీ కోసం బై బై బాబు క్యాంపెయిన్ చేయడం ఎంత నిజమో, అమ్మ ఒడి కింద ఇద్దరు బిడ్డలకు రూ.15 వేలు చొప్పున ప్రతి తల్లికి ఇస్తాం అని ప్రచారం చేయడం కూడా అంతే నిజం.

మరి ప్రతి బిడ్డకు రూ.15 వేలు ఇచ్చే ఉద్దేశం లేకపోతే నాతో ఎందుకలా ప్రచారం చేయించారు? మీరు కూడా ఎందుకు ప్రచారం చేశారు? సంపూర్ణ మద్య నిషేధం చేస్తామని, జలయజ్ఞం పూర్తిచేస్తామని, ప్రత్యేకహోదా సాధిస్తాం అని ఎందుకు ప్రచారం చేయించారు? మీరు కూడా అదే విధంగా ఎందుకు ప్రచారం చేశారు? దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమా?" అంటూ షర్మిల వైసీపీ నేతలపై ధ్వజమెత్తారు.

## జమ్మూ కశ్మీర్ మాజీ సీఎం మెహబూబా ముఫ్తీ గృహ నిర్బంధం!

తనను గృహ నిర్బంధం చేసినట్లు జమ్మూ కశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, పీడీపీ అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీని సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. కశ్మీర్ అమరుల దినోత్సవం సందర్భంగా 'మజార్ ఏ షుహదా'ని సందర్శించకుండా అడ్డుకోవడం లో భాగంగా తనను నిర్బంధించినట్లు ఆరోపించారు.

'మజార్ ఏ షుహదా'ను సందర్శించకుండా ఉండేందుకు తనను హౌస్ అరెస్ట్ చేశారన్నారు. కశ్మీర్ ప్రజల స్ఫూర్తిని అణచివేయలేరనడానికి అమరుల త్యాగాలే నిదర్శనమన్నారు. అమరులకు నివాళులు అర్పించడాన్ని నేరంగా పరిగణిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యల వల్ల మన హక్కులు, గౌరవాన్ని కాపాడుకోవడం కోసం మరింత పోరాటం చేయాలనే సంకల్పం పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా తన గేట్‌కు తాళం వేసిన ఫొటోలను షేర్ చేశారు.

మాజీ సీఎం, నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లాను కూడా హౌస్ అరెస్ట్ చేసినట్లుగా వార్తలు వస్తున్నాయి. అమరవీరులకు నివాళులు అర్పించేందుకు వీలు లేకుండా అడ్డుకుంటున్నారని ఆయన పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 1931లో అప్పటి కశ్మీర్ మహారాజుకు వ్యతిరేకంగా పోరాడిన 22 మంది నిరసనకారులు... సైన్యం చేతిలో ప్రాణాలు కోల్పోయారు. వారి త్యాగాలకు గుర్తుగా కశ్మీర్‌లో 'మజార్ ఏ షుహదా'ను ఏర్పాటు చేశారు.

పంచాంగం

| ఆదివారం 14-07-2024 |
|---|
| క్రోధి నామ సంవత్సరము |
| ఉత్తరాయణం, గ్రీష్మరుతువు |
| ఆషాఢ మాసం |

| | |
|---|---|
| తిథి | : శు. అష్టమి ప. 01.55 |
| నక్షత్రం | : చిత్త రా. 08.04 |
| వర్జ్యం | : తె. 02.11 ల 03.55 |

## ప్రభుత్వంపై బ్లూ మీడియా దుష్ప్రచారం చేస్తోంది



**అమరావతి:** తల్లులను కూడా మోసం చేసిన చరిత్ర వైకాపాది అని ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. మంగళగిరి లోని తెదేపా కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తల్లికి వందనం పథకంపై మాట్లాడే అర్హత వైకాపా నేతలకు లేదన్నారు.

"ఎంతమంది పిల్లలున్నా అమ్మ ఒడి ఇస్తామని చెప్పి వైకాపా నేతలు మోసం చేశారు. రూ.15వేలు ఇస్తామని చెప్పి తగ్గించి ఇచ్చారు. అది కూడా 2020 నుంచి అమలు చేశారు. ఐదేళ్లలో ఒక సంవత్సరం ఎగ్గొట్టారు. మా ప్రభుత్వం వచ్చి 30 రోజులు కాకుండానే ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వంపై బ్లూ మీడియా దుష్ప్రచారం చేస్తోంది. తల్లికి వందనం పథకానికి మేం మంగళం పాడినట్టు తప్పుడు వార్తలు రాస్తున్నారు. ఆ పథకం విధివిధానాలపై ఆలోచిస్తున్నాం. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి విద్యార్థికీ రూ.15వేలు ఇస్తాం. తల్లికి వందనం కార్యక్రమం పండగలా నిర్వహిస్తాం. మాట ఇస్తే నిలబెట్టుకునే ప్రభుత్వం మాది.. మాట ఇస్తే మడమతిప్పే ప్రభుత్వం జగన్‌ది" అని నిమ్మల రామానాయుడు విమర్శించారు.

## మిషన్ శక్తిపై అవగాహన



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం మండలం గవరవరం సెక్టార్ పరిధిలో గల లకవరం అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం మిషన్ శక్తి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టివలె పిల్లలు మహిళలపై చోటు చేసుకుంటున్న హత్యలు అత్యాచారాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

అలాగే గ్రామాల్లో చోటుచేసుకుంటున్న చెడు సంఘటనలు మంచి సంఘటనలు గురించి బాలింతలకు గర్భవతులకు వివరించారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి చెడులు తెలియజేయాలన్నారు.

## మలేరియా పై మాస్ సర్వే



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం మండలం గవరవరం పీ. హెచ్. సీ పరిధిలో గల వెంకన్నపాలెం, చోడవరం-2 సచివాలయం పరిధిలోనూ శుక్రవారం మలేరియా మాస్ సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ మలేరియా

మాస్ సర్వే కార్యక్రమాన్ని జిల్లా మలేరియా అధికారి వరహాలదొర, చోడవరం సబ్ యూనిట్ అధికారి ఎస్వీ రమణ, ఏవో తదితరులు పర్యవేక్షించారు. స్థానికులకు తగు సూచనలు సలహాలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యూఎస్ ప్రదీప్, డాక్టర్ ఎం సత్యదీపక్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ సమాచారమ్

ఆదివారం 14-07-2024


## వైవాహిక వైఫల్యాలు

1.మాంగళ్య ముహూర్తానికి ప్రాధాన్యత ఇవ్వకపోవటం..

**ఫలితం:** దీనివలన వచ్చే నష్టం మనోవైకల్యం, చిత్తచాంచల్యం, అన్యోన్యత లేకపోవటం..

భార్యా భర్తలు మంచి సంతానం పొందకపోవటం..!

2. జీలకర్ర బెల్లం పెట్టాక వధూవరులు ఒకరి కళ్లలోఒకరు చూపులు నిలపకపోవటం..

-

**ఫలితం:** దీనివల్ల కలిగే నష్టం వారి మధ్య ప్రేమ లోపించటం..!

(వీడియోలు ఫోటోల వైపు మాత్రమే చూడటం)

(పోటోలు తీపి జ్ఞాపకాలే కానీ ధర్మం ఆచరించాకే మిగతావి)

3. ఫోటోలు వీడియోలపై తమ దృష్టంతా ఉంచటం.. **ఫలితం:** దీనివలన కలిగే నష్టం సంస్కారం, లోపించటం...!

4. తలంబ్రాల కు బదులు థర్మాకోల్ మరియు రంగుల గుండ్లు పోసుకోవటం..

**ఫలితం:** దీనివలన బంధు ద్వేషం, ఆర్థిక ఇబ్బదులు...!

5. బంధువులు చెప్పులు వేసుకొని కళ్యాణ మండపం లోనికిరావటం వధూవరులని ఆశీర్వదించటం..

**ఫలితం:** దీనివలన మంటపంలో ఉండే దేవతలు వెళ్లిపోయిజీవితంలో ఇబ్బందులు ఎదుర్కొనటం..!

6. బఫే భోజనాలు..

**ఫలితం**: దీనివలన అన్నదాన ఫలితం పొందక పోవటం.!

7. వేదమంత్రాలు మైకుల్లో వినకుండా వాటి స్థానంలో సినిమా పాటలు వినటం..

**ఫలితం:** దీనివలన దైవ కటాక్షం దూరమవ్వటం..!

ఇవేకాక ఇంకా చాలా పొరపాట్లు ఉన్నాయి.

అవన్నీ గ్రహించి శాస్త్రీయ విధానంగా వివాహం జరుపుకొని భగవంతుడి కృపకు పాత్రులై మంచి జీవితం గడుపుతూ మంచి సంతానం పొంది పదిమందికీ ఆదర్శంగా నిలవండి....

అందరికి చెప్పండి, చెప్పకపోతే తప్పు, చెప్పినా వాడు పాటించక పోతే వాడి కర్మ. ఇవి శాస్త్రం లో ప్రతి పనీ ఒక నిర్ధిష్ట లక్ష్యం కోసం ఏర్పాటు చేశారు.

వాటిని పాటించకుండా వెర్రి తలలు వేస్తే ఏమి జరుగుతుంది అని, ఆలోచనతో ఒక 15000 మంది దంపతులపై గడచిన 20 సంవత్సరాల నుంచి observe చేస్తున్న ఒక పండితుల టీం చేసిన కృషికి అక్షర రూపం ఈ వ్యాసం.

## ఏపీలో 37 మంది ఐపీఎస్ అధికారులు బదిలీ

బదిలీ ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్ నీరభ్‌కుమార్ ప్రసాద్

శ్రీకాకుళం ఎస్పీగా కేవీ మహేశ్వర్‌రెడ్డి

విజయనగరం ఎస్పీగా వకుల్ జిందాల్

అనకాపల్లి జిల్లా ఎస్పీగా ఎం.దీపిక

సత్యసాయి జిల్లా ఎస్పీగా వి.రత్న

పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీగా ఎస్వీ మాధవరెడ్డి

కాకినాడ జిల్లా ఎస్పీగా విక్రాంత్ పాటిల్

గుంటూరు జిల్లా ఎస్పీగా ఎస్.సతీశ్‌కుమార్

అల్లూరి జిల్లా ఎస్పీగా అమిత్ బర్దార్

విశాఖ సిటీ డిప్యూటీ కమిషనర్ 2గా తుహిన్ సిన్హా

పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీగా అద్నాన్ నయీమ్ ఆస్మీ

తూర్పుగోదావరి జిల్లా ఎస్పీగా డి.నరసింహ కిషోర్

అన్నమయ్య జిల్లా ఎస్పీగా వి.విద్యాసాగర్ నాయుడు

కోనసీమ జిల్లా ఎస్పీగా బి.కృష్ణారావు

కృష్ణజిల్లా ఎస్పీగా ఆర్.గంగాధర్‌రావు

ఏలూరు జిల్లా ఎస్పీగా కె.ప్రతాప్ శివకిషోర్

పల్నాడు జిల్లా ఎస్పీగా కె.శ్రీనివాసరావు

ఏపీఎస్పీ విజయనగరం బెటాలియన్ కమాండెంట్‌గా మల్లికాగార్గ్

ప్రకాశం జిల్లా ఎస్పీగా ఏ.ఆర్.దామోదర్

కర్నూలు జిల్లా ఎస్పీగా జి.బిందు మాధవ

నెల్లూరు జిల్లా ఎస్పీగా జి.కృష్ణకాంత్

నంద్యాల జిల్లా ఎస్పీగా అధిరాజ్ సింగ్ రానా

కడప జిల్లా ఎస్పీగా వి.హర్షవర్ధన్ రాజు

అనంతపురం జిల్లా ఎస్పీగా కేవీ మురళీకృష్ణ

తిరుపతి జిల్లా ఎస్పీగా ఎల్.సుబ్బారాయుడు

ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ ఎస్పీగానూ సుబ్బారాయుడుకు అదనపు బాధ్యతలు

ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ పోలీస్ కమిషనర్‌గా (శాంతిభద్రతలు) గౌతమీ శాలి

ఇంటెలిజెన్స్ అడ్మిన్ ఎస్పీగా వి.గీతాదేవి

డీజీపీ ఆఫీసులో రిపోర్టు చేయాలని రఘువీరారెడ్డి, సిద్ధార్థ్, సుమిత్ సునీల్, పి.జగదీశ్, ఎస్.శ్రీధర్, సత్తిబాబు, రాధిక, మేరీ ప్రశాంతి, ఆరిఫ్ హఫీజ్‌కు ఆదేశం.

# రామావతారంలో భక్తులకు దర్శనమిచ్చిన జగన్నాథుడు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** శ్రీ జగన్నాథ స్వామి రథోత్సవంలో భాగంగా స్థానిక గూడ్స్ రోడ్ వద్ద ఉన్న ఇంద్ర జ్యూమ్న హాలు వద్ద కొలువైన సుభద్రా బలభద్ర సమేత జగన్నాథ స్వామి వారి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం జగన్నాథ స్వామి భక్తులకు రామావతారం లో దర్శనమిచ్చారు. ఉదయం ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు అనకాపల్లి పరిసర ప్రాంతాల గ్రామాల నుండి భక్తులు ఆలయానికి తరలివచ్చి జగన్నాథ బలబద్ర సమేత సుభద్ర అమ్మవారిని దర్శించుకుని పూజలు సమర్పించారు. ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ దాడి బుజ్జి( వైభవ్), ఆలయం ఈవో రాజ సులోచన ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పర్యవేక్షించారు. ఆలయ ప్రధాన అర్చకులు బంకుపల్లి సత్యనారాయణ,డైరెక్టర్లు. బొండా రమేష్, అనకాపల్లి మోహన్ రావు, బోడ్డేడ వెంకట చలపతిరావు, కాండ్రేగుల వెంకట వీర అప్పారావు, బుగత కోటేశ్వరరావు, యల్లమల్లి ధనలక్ష్మి, బుద్ద లక్ష్మి అప్పారావు, శరగడం కృష్ణ , తదితరులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నమాచార్య వాగ్గేయ వరదాయిని బృందం సంస్థ వ్యవస్థాపకుడు తిమ్మాపాత్రుని చక్రవర్తి ఆధ్వర్యంలో ఆలపించిన అన్నమయ్య కీర్తనలు ,భక్తి గీతాలు భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి. అలాగే బృందం నిర్వహించిన కోలాటాలు భక్తులను అలరించాయి. ఈ సందర్భంగా చక్రవర్తిని ఆలయ చైర్మన్ వైభవ్ బుజ్జి ఘనంగా సత్కరించారు.

## నోరూరే పులస చేప వలకు చిక్కె ధర రూ.24 వేలు పలికే..!



**రామచంద్రపురం (కోనసీమ)** : గోదావరి జిల్లా వాసుల పులస చేపలంటే చెప్పనక్కరలేదు. వాటి డిమాండే వేరు..! పుస్తెలమ్మి అయినా పులస తినాల్సిందే అనే నానుడి తెలిసిందే.. ఆ చేప టేస్టు అలా ఉంటుంది మరి..! అందుకనే వీటిని కొనడానికి జనాలు ఎగబడుతుంటారు. పులస పడిందా.. ఆ మత్స్యకారుడి పంట పండినట్లే..! ధర అంత ఎక్కువ మరి..! ప్రస్తుతం గోదావరి పరీవాహక ప్రాంతంలోని అప్పారాముని లంకలో పులస ఒకటి మత్స్యకారుల వలలోకి చిక్కింది. దీని ధర రూ.24,000 పలికింది..!

గోదావరికి వరద నీరు ప్రవాహం రావడంతో వరదనీటి తీపికి సముద్రంలోని ఉప్పు చేపలైన పులస చేపలు గోదావరిలో ఈదుకుంటూ ధవలేశ్వరం వరకు ప్రయాణం సాగిస్తాయి. ప్రస్తుతం గోదావరిలోకి వారం రోజులుగా వరద నీటి ప్రవాహం పెరగడంతో పులస చేపలు మత్స్యకారుల వలలకు చిక్కుతున్నాయి. గోదావరి పరీవాహక ప్రాంతంలోని అప్పారాముని లంకలో పులస ఒకటి మత్స్యకారుల వలలోకి చిక్కడంతో దీని ధర రూ.24,000 పలికిందని చెబుతున్నారు. ఎంతో రుచికరంగా ఉండే ఈ పులస చేపను బెండకాయలు కొత్తిమీరతో కలిపి వండుతారు. దీంతో దీని రుచి మరింత అమోఘంగా ఉంటుంది. గోదావరి పరిసర ప్రాంతవాసులు పులస చేపలను తమ బంధువులకు హైదరాబాదు తదితర ప్రాంతాలకు వండి పంపించటం ఆనవాయితీ. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్‌టి రామారావుకు తూర్పు గోదావరి ప్రాంతం నుండి ప్రతి యేట పులస చేపల కూర పంపించటం ఇక్కడ ఆనవాయితీగా ఉండేది. ప్రస్తుతం పలువురు రాజకీయ నాయకులు తమ తమ అధినాయకులకు పులస చేప వంటల రుచి చూపిస్తుంటారు. అయితే ఈ పేరు వినగానే నోరూరే వినియోగదారులకు దీని ధర వింటే మాత్రం గూబగుయ్యి మంటుంది. పాతికవేల రూపాయలు పెట్టి ఈ చేపను కొనాలంటే సామాన్యులకు కష్టం. ఇక ఉద్యోగులు, బడా వ్యాపారులు, రాజకీయ నాయకులు ఎంత ధర అయినా వెనుకాకుండా పులస చేపలను కొంటారు. ప్రస్తుతం సీజన్ ప్రారంభమైంది వచ్చే నెల ఆగస్టు నాటికి పులస చేపల లభ్యత మరింత పెరిగితే ధర కాస్త సామాన్యులకు అందుబాటులోకి వస్తుందని పలువురు చెబుతున్నారు. అయితే మత్స్యకారులకు పులస చేపల వల్ల భారీ ఆదాయం సమకూరుతుంది.

## విజయగణపతికి పంచామృతాభిషేకాలు



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో శనివారం ఉదయం విజయగణపతికి ప్రత్యేక పూజలు చేసారు. దేవాల యం అర్చకులు చాణక్య, శ్రీహర్షల ఆధ్వర్యంలో హస్తా నక్షత్రాన్ని పురస్కరిం చుకుని విజయ గణపతికి స్నపనము, పంచా మృతా భిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజలు చేసారు. ఈ ఉత్స వంలో ఎన్‌సిఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజవల్లి దంపతులు, శ్రీనివాసరాజు, ఎన్ వి రమణ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తితో జిల్లా కలెక్టర్ మర్యాద పూర్వక భేటీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యు. దుర్గాప్రసాద్ రావుతో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. శనివారం ఉదయం విశాఖ పట్నంలోని సర్క్యూట్ హౌస్ కు చేరుకున్న రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్, పోలీస్ కమిషనర్ ఎస్. బాగ్చి లతో పాటు వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయ స్వాగతం పలికారు. వివిధ అంశాలపై కాసేపు మాట్లాడారు.

# రాష్ట్రంలో జర్నలిస్టులు సమస్యలు తక్షణమే పరిష్కరించండి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో సుదీర్ఘకాలం నుంచి పెండింగ్ లో ఉన్న వర్కింగ్ జర్నలిస్టులు సమస్యలను తక్షణమే కూటమి ప్రభుత్వం పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు డిమాండ్ చేశారు. శనివారం ఇక్కడ సింకా గ్రాండ్ లో జరిగిన ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన విశాఖపట్నం యూనిట్ సర్వసభ్య సమావేశంలో ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 2014 నుంచి ఆయా ప్రభుత్వాలు జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించలేదని దీని వల్ల ఎంతోమంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఒక ప్రభుత్వం టిడ్ కో ఇల్లు కేటాయించనున్నట్లు దరఖాస్తులు స్వీకరించగా మరో ప్రభుత్వం మూడు సెంట్లు స్థలాలు అందిస్తామని ఆన్ లైన్ లో దరఖాస్తులు తీసుకొని ఏమీ చేయలేద న్నారు.





అలాగే అక్రిడేషన్,అటాక్స్ కమిటీలను తిరిగి పునరుద్ధరించాలని, ఇక 11 రాష్ట్రాలలో అమలు చేస్తున్న జర్నలిస్టుల పెన్షన్స్ స్కీంను ఆంధ్రప్రదేశ్ లో కూడా అమలు చేయాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమ పథకాలు అమలు చేసే వాటిలో విధిగా ఆయా సంఘాలను భాగస్వామ్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశం కు అధ్యక్షత వహించిన జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ చాలా కాలం నుంచి పెండింగ్ లో ఉన్న ఐదు ప్రధాన అంశాలపై ఈ కార్యవర్గ సమావేశంలో ప్రత్యేక తీర్మానాలు చేశామన్నారు . వీటిని త్వరలోనే ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను రాష్ట్ర కార్య వర్గంతో కలిసి నివేదిస్తామన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి తమ వంతు నిరంతరం కూడా కృషి చేస్తామన్నారు. అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు, అందరికి అక్రిడేషన్లు వెంటనే మంజూరు చేయాలని కోరారు. గతంలో ఉన్న నిబంధనను తొల గించి అక్రిడేషన్లు జారీ ప్రక్రియను సులభ తరం చేయాలన్నారు. రాష్ట్ర నాయకులు కొండబాబు మాట్లాడుతూ జర్నలిస్టులు సమస్యలు పరిష్కారానికి నిరంతరం తమ యూనియన్. రాజీ లేని పోరాటం సాగిస్తుందన్నారు. విశాఖ అర్బన్ అధ్యక్షులు పి నారాయణ మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా జర్నలిస్టులుగా కొనసాగుతున్న వారికి వెంటనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. విశాఖ లో జర్నలిస్టుల హక్కు ల సాధన కోసం తాము నిరంతరం పోరాటం సాగిస్తున్నామన్నారు. సమావేశం లో రూరల్ అధ్యక్షులు వెంకటేష్, ఈశ్వరరావు, మధు, ఇరోతి ఈశ్వర్ రావు తదితరులు ప్రసంగించారు.

**విశాఖపట్నం జిల్లా నూతన కార్యవర్గం**

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా సర్వసభ్య సమావేశం మరియు ఎన్నికలు రైల్వే న్యూ కాలనీలోని సింకా గ్రాండ్ లో శనివారం జరిగాయి.ఏపీడబ్ల్యుజేఎఫ్ జిల్లా అధ్యక్షులు గా పోతుమహంతి నారాయణ్, కార్యదర్శిగా జి. శ్రీనివాసరావు, డిప్యూటీ జనరల్ సెక్రెటరీగా ఏ.సాంబశివరావు ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా డి. రవికుమార్,పి. సూర్య ప్రసాద్ కోశాధికారిగా బి. సీతారామమూర్తి ఉపాధ్యక్షులుగా టి.కృష్ణ మూర్తి నాయుడు, కె.సత్యనారాయణ,కే మురళీకృష్ణ, కే కృష్ణ పాత్రో,ఎన్ రామకృష్ణ,బండారు శివప్రసాద్, సంయుక్త కార్యదర్శులుగా ఆర్ వరప్రసాద్, పిల్లా నగేష్ బాబు, గొడబ రాంబాబు, పి.నాగేశ్వరరావు, పక్కి వేణుగోపాల్, వై.రామ కృష్ణ మరో 15 మంది కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సమావేశం మరియు ఎన్నికలకు ముఖ్య అతిథిగా ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆంజ నేయులు ఎన్నికల పరిశీలకులుగా జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మరియు కొండబాబులు హాజరయ్యారు.

# కూటమి ప్రభుత్వంలో 30 రోజుల్లో అద్భుతమైన నిర్ణయాలు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఐదు సంవత్సరాలలో జగన్ మోహన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వంలో చేయలేని ఇచ్చిన హామీలు సక్రమంగా అమలు చేయలేని పనులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒక నెల కాలంలోనే అద్భుతమైన పనులను తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి చూపించి ప్రజల నమ్మకాన్ని రుజువు చేశారని మాజీ శాసన మండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. శనివారం పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు . ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రధానమైన ఐదు డిమాండ్లను మెగా డీఎస్సీ, వృద్ధాప్య పెన్షన్లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, అన్నా క్యాంటీన్లు, ఉచిత ఇసుక కార్యక్రమాలను అమలు చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని, దీనికి పూర్తి సహాయ సహకారాలు పవన్ కళ్యాణ్, మోడీ ప్రభుత్వం అందిస్తున్నారని,నాగ జగదీష్ అన్నారు.30 రోజుల్లో 30 కార్యక్రమాలను నిర్దిష్టమైన ప్రణాళిక ప్రకారం అమలు కు నిర్ణయాలు తీసుకుంటూ రాష్ట్రంలో జరుగుతున్న స్మగ్లింగ్ కార్యక్రమాలు గంజాయి, డ్రగ్స్, ఎర్రచందనం లాంటి వాటికి కఠిన చర్యలు తీసుకుంటూ కట్టడి చేయడానికి అధికారులకు ఆదేశాలిస్తూ, ప్రజలకు రైతులకు జీవనాడి పోలవరం ప్రాజెక్టు సందర్శించి, వైసిపి ప్రభుత్వంలో జరిగిన అక్రమాలను, నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించిన విషయాలను ప్రజలకు శ్వేత పత్ర రూపంలో విడుదల చేసి ప్రజల ముందు ఉంచారని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పై, త్వరలో శ్వేత పత్రం విడుదల కానున్నదని, అమరావతి రాజధాని విధ్వంసం పై, తొమ్మిది సార్లు కరెంటు చార్జీలు పెంచి, విద్యుత్ ప్రాజెక్టులను నాశనం చేసి, ప్రజలపై భారాలు మోపి, విద్యుత్ సంస్థలో జరిగిన దోపిడీ వివరాలను శ్వేత పత్రం ప్రజల



ముందు పెట్టారని నాగ జగదీష్ అన్నారు. హిందువుల ఆరాధ్య దైవం అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులు తిరుమలలో వైసీపీ ప్రభుత్వములో జరిగిన అవినీతి అక్రమాలు, భక్తుల సౌకర్యాలు వంటి వాటిపై ప్రక్షాళనం కోరిన దానిపై కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే మొట్టమొదటి కార్యక్రమంగా తీసుకుని భక్తుల ఆలోచనకు అనుకూలంగా, అన్నదానం, స్వామి వారి ప్రసాదం, దర్శనం, శానిటేషన్,వంటి వాటిపై ఇప్పటికే చర్యలు తీసుకున్నారని, బడ్జెట్, శ్రీవాణి ట్రస్ట్, ఇంజనీర్ విభాగం లో జరిగిన అవినీతి పై విచారణకు విజిలెన్స్ కమిటీని వేసి ఆదేశాలు ఇచ్చారని, కేంద్ర ప్రభుత్వంలో ప్రధాని మోడీ, హెూం శాఖ మంత్రివర్యులు అమిత్ షా ను కలిసి రాష్ట్రానికి రావలసిన ఆర్థిక కార్యక్రమాల కోసం అలాగే ఏడుగురు కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞాపన పత్రాలు ఇచ్చే సహకారం అందించాలని కోరారని, కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి ప్రాధాన్యత కల్పించాలని ఆర్థిక మంత్రి నిర్మల సీతారాంతో చర్చల జరిపి సహకారం అందించాలని కోరారని నాగ జగదీష్ వివరించారు. ఆగస్టు నెలలో 183 అన్నా క్యాంటీన్లు ప్రారంభించి బడుగు బలహీన వర్గాల వారికి ఆకలి తీర్చే కార్యక్రమాన్ని నెరవేర్చుతున్నారని నాగ జగదీష్ అన్నారు.

## పరిశ్రమల్లో పూర్తిస్థాయి భద్రతా ప్రమాణాలను అమలు చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ఉన్న పరిశ్రమలలో పూర్తిస్థాయి భద్రతా ప్రమాణాలను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అన్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నూతన జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పారిశ్రామిక మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ మొదటి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ రకాల చిన్నా మరియు మధ్యతరహా పరిశ్రమలు అనేకం ఉన్నాయన్నారు. పరిశ్రమల నిర్వహణకు జిల్లా యంత్రాంగం పూర్తి సహాయ సహకారాలు అందించటం జరుగుతుందన్నారు. అదే విధంగా అచ్యుతాపురం పరిశ్రమల సంఘం సభ్యులు జిల్లా కలెక్టరుకు విన్నవించిన సమస్యలపై చర్చించారు. ముందుగా అచ్యుతాపురం నుండి పరవాడ రోడ్డు మరమ్మత్తుల పనులు, పరిశ్రమలలో పనిచేసే వారికి బస్సు సౌకర్యం, పరిశ్రమలకు హెచ్.టి.పవర్ సప్లై, నీటి చార్జీలు, లోడింగ్/ అన్ లోడింగ్ హమాలి సమస్యలు, ట్రక్ పార్కింగ్ మరియు డ్రైనేజ్ సమస్యలపై అధికారులు తీసుకుంటున్న చర్యలు గురించి జిల్లా కలెక్టర్ చర్చించారు. తదుపరి సమావేశం నాటికి సమస్యలు పరిష్కంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, ఏ.పీ.ఐ.ఐ.సీ. జోనల్ మేనేజర్ హరి ప్రసాద్, భూగర్భ గనుల శాఖ, కార్మిక శాఖ, వివిధ పరిశ్రమల కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు కాగితపు సంచులనే వాడాలి - డైట్ ప్రిన్సిపాల్



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** పర్యావరణ పరిరక్షణ పూర్తి స్థాయిలో జరగాలంటే కాగితపు సంచులనే వాడాలని స్థానిక జిల్లా విద్యా శిక్షణ సంస్థ( డైట్) ప్రిన్సిపాల్ ఎం.జ్యోతి కుమారి అన్నారు. స్థానిక డైట్ ఆవరణలో ప్రపంచ కాగితపు సంచుల దినోత్సవం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఛాత్రోపాధ్యాయులు పలు రకాల, వివిధ సైజుల్లో కాగితపు సంచులను తయారు చేసారు. వారిని అభినందించిన డైట్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ భూతం ఆవరించి ఉందని, దానిని తరిమి కొట్టి పర్యావరణాన్ని పరిరక్షించాలంటే కాగితపు సంచులు వాడడమే ఉత్తమ మార్గం అని ఆమె అన్నారు. కార్యక్రమం లో డైట్ అధ్యాపకులు మాణిక్యం నాయుడు, ఎల్ సుధాకర్, గొట్టేటి రవి, ఎం మహాలక్ష్మి, సోమయాజులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోణతాల రామకృష్ణ దృష్టికి భవన నిర్మాణ కార్మికుల సమస్యలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టి పెండింగ్ క్లెయిమ్స్ నిధులు మంజూరు చేసి కార్మికులు ను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ జనసేన ఎమ్మెల్యే కోణతాల రామకృష్ణను కోరారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో కార్మికులు ప్రతినిధి బృందంతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు, సంక్షేమ పథకాలు అమలు, జీ.ఓ. 17 ద్వారా నిధులు వేరే ప్రభుత్వ అవసరాలకు మళ్లింపు, నవరత్నాల పేరుతో సంక్షేమ బోర్డు పథకాలు జగన్మోహన్ రెడ్డి నిలిపివేసి కార్మికుల పొట్టలు కొట్టిన తీరు వివరించారు. సంక్షేమ బోర్డును పునరుద్ధరించి, పెండింగ్ లో 46 వేల క్లెయిమ్స్ నిధులను మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. దారిమళ్లించిన నిధులను రికవరీ చేసి బోర్డు అకౌంట్ లో జమ చేయాలని, సంక్షేమ బోర్డు సక్రమంగా పనిచేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిల్లో కమిటీలు ఏర్పాటు చేయాలని, ఆయా కమిటీల్లో కేంద్రస్థాయి కార్మిక సంఘాలసభ్యులను నియమించాలని కోరారు.

స్పందించిన ఎమ్మెల్యే కోణతాల రామకృష్ణ మాట్లాడుతూ వినతి పత్రంలో ఉన్న సమస్యలను డిప్యూటీ సి.ఎం. దృష్టిలో పెట్టి సమస్య పరిష్కారం చేస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఆలం శంకర్, నగిరి రామారావు, బండారు వెంకటేష్, మొల్లేటి ఈశ్వరరావు, తోట సత్తిబాబు, పెద్దిశెట్టి దుర్గ, వెందురుపర్తి మాణిక్యలరావు, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో ప్రారంభం కానున్న అన్న క్యాంటీన్లు

## తగరపువలసలో రెండవ అన్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేయాలి

**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఎన్నికల ప్రచారం లో తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి అయిన తరువాత అన్న క్యాంటీన్ల ఫైల్ పై సంతకం కూడా చేసారు. ఈ దిశలో ఈ ఏడాది ఆగస్టు 15 నాడు అన్న క్యాంటీన్లను ప్రారభించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో లో రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లు నిర్లక్ష్యానికి గురై మూతపడ్డాయి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం తిరిగి వాటిని తెరిచి పేదవారికి 5 రూపాయిలకే (పూటకు) ఆహారం అందించడానికి నిర్ణయం తీసుకొంది.

**భీమిలి నియోజక వర్గంలో 4 అన్న క్యాంటీన్లు :** గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో భీమిలి నియోజకవర్గంలో తగరపువలస, భీమిలి, మారికవలస, మధురవాడ (వాంబే కోలనీ) 4 అన్న క్యాంటీన్లు ప్రారంభమయ్యాయి. అయితే అవి నిరాదారణకు గురై పూర్తిగా పాడయ్యాయి. మరలా వాటిని పునరుద్ధరించే పనుల్లో అధికారులు కృషి చేస్తున్నారు.



జీవీఎంసీ పరిధిలో గల 4 అన్న క్యాంటీన్ల పునరద్ధరణకు అధికారులు 66 లక్షల రూపాయిలను మంజూరు చేసింది. (ఒక్కక్క దానికి 16లక్షల 50 వేల రూపాయిలు) ఈ సందర్భంగా భీమిలి జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి మాట్లాడుతూ భీమిలి జోన్‌లో భీమిలి, తగరపువలసల్లో గల అన్న క్యాంటీన్ల పునరుద్ధరణలో భాగంగా గోడలు ప్లాస్టింగ్‌లు, రంగులు వేయడం, విద్యుత్ పురుద్ధరణ, తాగునీటి సరఫరా, తలుపులు, కిటికీలు అమరిక తదితర పనులు చేపట్టామని అన్నారు.

**తగరపువలస లో మరో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలి :** పేదవానికి పూటకు ఒకసారి 5 రూపాయిలకే ఆహారం లేదా అల్పాహారం అందించాలనే గత తెలుగుదేశం ప్రభుత్వ నిర్ణయం పేదల పాలిట అన్నతరువుగా మారింది. మరలా కూటమి ప్రభుత్వం రావడం తోనే వాటికి జీవం పోయడం పై పేదలు హర్షం వ్యక్తం చేస్తున్నారు భీమిలి నియోజక వర్గ ముఖ్య కూడలి అయిన తగరపువలస కు నియోజకవర్గం నుండే కాకుండా పక్కనున్న భోగాపురం, జామి మండలాలు, ఇతర ప్రాంతాలనుండి భవన నిర్మాణ కార్మికులు, రైతులు, రైతుకూలీలు, కళాసీలు, రవాణా రంగ కార్మికులు, విద్యార్థులు, అల్పాదాయ ఉద్యోగులు తదితరులు వేలాది మంది నిత్యం తగరపువలస కు వచ్చి వెళుతుంటారు.అయితే గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోలో తగరపువలస అంబేద్కర్ కూడలి సమీపంలో ఏర్పాటయిన అన్న క్యాంటీన్ అంతమందికి సరిపడనంత ఆహారం అందించలేక పోయింది. ఉదయం, మధ్యాహ్నం, రాత్రి వేళల్లో తెరుచుకొన్న ఒక గంట లోనే ఆహారం అయిపోయిన పరిస్థితి ఉండేది దీనివల్ల చాలామంది ఆహారం అందక తిరిగి వెనుకకు వెళ్లిపోయే పరిస్థితి దుస్థితి కలిగింది. వీటి దృష్ట్యా తగరపువలస లో గల అన్న క్యాంటీన్‌కు తోడు తగరపువలసలోనే మరో చోటు (మధురవాడ పరిధిలో మారిక వలస, మధురవాడ వాంబే కోలనీలో ఉన్నట్లు) అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తే అల్పదాయవర్గాల కార్మికులకు ఎంతో ఉపయోగకరం గా ఉంటుందని స్థానికులు అంటున్నారు. కావున ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి వివిధ పనుల నిమిత్తం తగరపువలస కు వచ్చి వెళిపోతున్న వారికి పట్టెడు ఆహారం అందించాలని వారు కోరుతున్నారు.

# ఎస్సీల అసైన్డ్ భూములు ఎస్సీలకే అమ్మాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జీ వో నెంబర్ 596 ప్రకారం ఫ్రి హోల్డ్ చేసిన అసైన్డ్ భూములు కొనుగోలు లో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేయాలంటే అసైన్డ్ భూముల క్రయ విక్రయాలు ఎస్సీల నుండి ఎస్సీలకు మరియు బీసీల నుండి బీసీలకు మధ్యనే జరిగేలా షరతులతో జీ వో లో సవరణ చేయాలని విదసం ఐక్య వేదిక రాష్ట్ర సమితి సమన్వయకర్త డాక్టర్ బూసి వెంకట రావు ప్రభుత్వానికి సూచించారు.

అసైన్డ్ భూముల కొనుగోలులో ఇన్సైడ్ ట్రేడింగ్ జరిగిన నేపథ్యంలో ఈ రోజు ఉదయం అంబెద్కర్ భవన్ వద్ద జరిగిన విదసం పత్రికా ప్రతినిధులు సమావేశంలో వెంకట రావు మాట్లాడుతూ 35/2023 అసైన్డ్ చట్ట సవరణ నేపథ్యంలో జి ఓ రాక ముందే మాజీ సీ ఎస్ జవర్ రెడ్డి, వైకాపా నాయకులు అసైన్డ్ రైతులను మభ్యపెట్టి ముందస్తు ఒప్పందాలతో బినామీలు, దళారీలు ద్వారా వందల ఎకరాల అసైన్డ్ భూములు అక్రమంగా కొనుగోలు చేసి ఇన్సైడ్ ట్రేడింగ్‌లి పాల్పడ్డారని ఇది అధికార రహస్య చట్ట ఉల్లంఘన కింద నేరం అన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో మొత్తం 34,000 ఎకరాల అసైన్డ్ భూములు రిజిస్టరు కాగా ఉత్తరాంధ్రలో జిల్లాల్లో 2 వేల ఎకరాల భూములు రిజిస్ట్రేషన్ జరిగాయని, జీ ఓ వచ్చిన నెల రోజులు వ్యవధిలో వేలాది



ఎకరాలు రిజిస్ట్రేషన్ల జరగడం, అసైన్డ్ దారుల నిజ జాబితా పై క్షేత్ర స్థాయిలో పరిశీలించి నిజమైన హక్కుదారుల వివరాలు వెబ్ ల్యాండ్‌లో నమోదు కాకుండా కలెక్టరు ఆదేశాలతో దొంగ రిజిస్ట్రేషన్లు చేసి వైసీపీ నేతలు భారీ కుంభకోణం చేశారన్నారు.

వైసీపీ ప్రభుత్వం లో ఉన్న పెద్దలు అధికారాన్ని అడ్డ%%% పెట్టుకుని అమాయక దళిత అసైన్డ్ రైతులను మోసగించి ఫ్రీ హోల్డ్ కు ముందు రెండేసి లక్షల రూపాయిలు భజాన చేతిలో పెట్టి ఎకరా రెండు మూడు కోట్లు విలువైన భూములు 5, 10 లక్షలకే కాజేసారని దుయ్యబట్టారు. లిఅసైన్డ్ భూములు ఇన్సైడ్ ట్రేడింగ్ పై కొత్త ప్రభుత్వం కూపీ లాగుతుంది అన్నారు.

ఈ మోసాలు అరికట్టాలంటే అసైన్డ్ భూములు అమ్మకాలు కొనుగోల్లు పై షరతులు విధించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీల భూములు ఆదివాసీల కే అమ్మాలనే షరతు ఉన్నట్లే దళితుల అసైన్డ్ భూములు దళితులే తప్ప ఇతరులు కొనుగోలు చేయడానికి అవకాశం లేకుండా జి ఓ లో సవరణ తేవాలన్నారు . అలాగే బిసిల పేరుతో ఫ్రీ హోల్డ్ అయిన భూములు బీసీలకు మాత్రమే రిజ్స్టేషన్ సౌకర్యం కల్పించారన్నారు... ఇంకా మెరుగైన పద్ధతిలో జీ ఓ సవరణ కోసం విదసం విస్తృత స్థాయిలో రిటైర్డు ఐ ఎ ఎస్ అధికారుల సమక్షంలో అసైన్డ రైతులతోను ,దళిత సంఘాల పెద్దలతో ను చర్చించి ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందజేస్తామని తెలిపారు.

స్వకులంలో కొనుగోలు దారులు మార్కెట్ ధరకు ముందుకు రారు అని ఫ్రీ హోల్డ్ దారులు ఆందోళన చెందకుండా ఎస్సి, బీసీ కార్పొరేషన్లు భూ బ్యాంకు స్కీం కింద ఫ్రీ హోల్డ్ భూములు కొనుగోలు చేయవచ్చు అని సూచించారు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో నష్ట పోయిన దళితులను ఆదుకోవాల్సిన బాధ్యత ముఖ్య మంత్రి చంద్ర బాబు, సాంఘిక సంక్షేమ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి పై ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో సోడా దాసి సుధాకర్, ఈతలపాక సుజాత, జాజి ఓంకార్, బల్ల కుమార్, బూ ల భాస్కర రావు, గుడివాడ ప్రసాద్, డి.నిర్మల, రవి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతికతతో ఆర్థికాభివృద్ధి సాధించవచ్చు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సాంకేతిక పరిజ్ఞానంతో ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని, వృత్తి నైపుణ్యత పెరిగినప్పుడే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని మాజీ మంత్రి, శాసనసభ్యుడు కొణతాల రామకృష్ణ పేర్కొన్నారు. శ్రీ గౌరీ గ్రంథాలయంలో జన శిక్షణా సంస్థాన్ సహకారంతో టైలరింగ్, బ్యూటీషియన్, కంప్యూటర్ శిక్షణా తరగతులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత జీవన పరిస్థితుల్లో వృత్తి నైపుణ్యతలుంటేనే జీవనాన్ని ఎదుర్కొనగలమని, నిరంతర పఠనం, శిక్షణ మరింత విజ్ఞానాన్ని తెలియజేస్తుందన్నారు. ఆధునిక సాంకేతికతల వల్ల ఆన్‌లైన్ వ్యాపారాలు, స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని తద్వారా ప్రయోజనాలను అందిపుచ్చుకోవడం ఎంత అవసరమో, మోసాలకు చిక్కకుండా జాగ్రత్తపడటమూ అంతే కీలకమని, అందుకు కంప్యూటర్ అక్షరాస్యత ఎంతో అవసరమన్నారు. మహిళలు, గ్రామీణుల్లో డిజిటల్ అక్షరాస్యత తక్కువగా ఉన్న నేపథ్యంలో జరుగుతున్న శిక్షణా తరగతులను డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్థికాభివృద్ధి, స్వయం ఉపాధి రంగంలో ప్రోత్సహించేందుకు టైలరింగ్, బ్యూటీషియన్, కంప్యూటర్ ఉచిత శిక్షణా తరగతులు దోహద పడతాయన్నారు. సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రామకృష్ణ అన్నారు.

జన శిక్షణా సంస్థాన్ (జెఎస్ఎస్) చైర్మన్ సీ.ఏ. రామరాజు మాట్లాడుతూ శిక్షణా కాలంలో స్టేషనరీ, మెటీరియల్‌ను ఉచితంగా అందిస్తామన్నారు. ప్రతి రోజూ మూడు గంటలు శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణలో నైపుణ్యం సాధించిన అభ్యర్థులకు సర్టిఫికేట్లు కూడా జారీ చేస్తామమని ఆయన చెప్పారు. శ్రీ గౌరీ గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ మాట్లాడుతూ ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే గ్రంథాలయాలను నిత్య దర్శనీయ కేంద్రాలుగా విద్యార్థులు, యువత గుర్తించాలని అన్నారు. సమావేశంలో జె.ఎస్.ఎస్. డైరక్టర్ కె.నాయుడు, గ్రంథాలయ అధ్యక్షుడు డి.నూక అప్పారావు, కోశాధికారి భీశెట్టి కృష్ణఅప్పారావు, మాజీ కార్యదర్శి మళ్ల బాపునాయుడు, సభ్యులు కాండ్రేగుల సత్యనారాయణ (ఎస్.ఎఫ్.ఐ.), బొడ్డేడ జగ్గ అప్పారావు పాల్గొన్నారు. అనంతరం గతంలో టైలరింగ్‌లో శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికేట్లును కొణతాల రామకృష్ణ అందజేశారు.

## వామనావతారంలో జగన్నాథుడు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** జగన్నాథుని అవతార మహోత్సవంలో భాగంగా శనివారం (దశావతారాల్లో భాగంగా) 6వ అవతారం అయిన వామనావతారంలో జగన్నాథుడు భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక ఇంద్రద్యుమ్న మందిరంలో కొలువై ఉన్న సుభద్ర బలభద్ర సహిత జగన్నాథుని ఆలయ ధర్మకర్త, ప్రధానార్చకులు ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీన సుభద్ర



జగన్నాథ కల్యాణ రాథోత్సవాలు ప్రారంభమ య్యాయి. దీనిలో భాగంగా స్వామి వారు రోజుకొక్క అవతారం భక్తులకు దర్శనమిస్తున్నారు. కాగా అర్చకులు రొంపిచర్ల కృష్ణమాచార్యులు స్వామి వారిని వామనావతారం లో సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ఆలయ ధర్మకర్త ప్రధానార్చకులు రొంపిచర్ల సింగరాచార్యులు వామనావతార వైశిష్ట్యం పై ఆధ్యాత్మిక ప్రసంగం చేసారు.

# విశాఖ నగర విశ్వ బ్రహ్మణ, స్వర్ణకారుల ఆత్మీయ సత్కార సభలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 38 వార్డులో వెనకబాటు వీధి శ్రీ విశ్వబ్రహ్మణ కమ్యూనిటీ హాల్‌లో జనసేన విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్‌ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నగర వ్యాప్తంగా స్వర్ణకారులు, విశ్వ బ్రహ్మణ కుటుంబ సభ్యులు మంగళ వాయిద్యాలతో, మేళ తాళాలతో ఘన స్వాగతం పలికారు. ఎన్నో ఏళ్లుగా విశ్వ బ్రహ్మణ కుటుంబ సభ్యులతో అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారని, ఎమ్మెల్యేగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా అనందకరం అని పలువురు వక్తలు హర్షం వ్యక్తంచేశారు. ఎమ్మెల్యే వంశీ



మాట్లాడుతూ కమిటీ వారు తమ దృష్టికి తీకువచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్వర్ణకారులు సమస్యలు, పలు అంశాలపై ఈ సందర్భంగా ప్రస్తావించారు. కార్యక్రమంలో విశాఖ విశ్వబ్రాహ్మణ సంఘం, నగర స్వర్ణకారులు సంఘం, వీర బ్రహ్మేంద్ర స్వామి వారి పూజా మందిరం, శ్రీ గాయత్రీ యువజన సేవా సంఘం, స్వర్ణ మాత సేవా సంఘంతో పాటు స్థానిక కార్పొరేటర్ గొడి విజయలక్ష్మి నరసింహా చారు, మదుపాక రవి, బాబ్జీ, ప్రసాద్, కొండ బాబు, రవి, ఉమా మహేశ్వర రావు పాల్గొన్నారు.

## సమాచార శాఖ డైరెక్టర్‌గా హిమాన్ష్ శుక్లా నియామకం పట్ల ఏపిజేయు హర్షం



**మచిలీపట్టణం, (ఆర్ఎన్ఐ):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ గా ఐ ఏ ఎస్ అధికారి హిమాన్ష్ శుక్లా ని నియమించటం పట్ల ఆంధ్ర ప్రదేశ్ జర్నలిస్ట్స్ యూనియన్ ఫర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్స్ మీడియా (ఏ పి జే యు ) ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చెసింది.

ఏ పి జే యు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు జాలే వాసుదేవనాయుడు, చలాది పూర్ణచంద్ర రావు లు నేడు ఒక ప్రకటనలో సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం వెంటనే వర్కింగ్ జర్నలిస్ట్స్ హెల్త్ పథకం రెన్యూవల్ చేయటం పట్ల కృత్ఞతలు తెలిపారు.

పాత్రికేయుల సంక్షేమానికి అన్ని చర్యలు తీసుకోవాలని వారు డైరెక్టర్ శుక్లా ని కోరారు.ఇంతకాలానికి ఈ శాఖకు అధిపతిగా దిగుమతి చేసుకునే విధానికి స్వస్తిపలికి జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి వాసుదేవ నాయుడు, పూర్ణచంద్ర రావు లు కృత్ఞతలు తెలిపారు.

చలాది పూర్ణచంద్ర రావు
జనరల్ సెక్రటరీ, ఏ పి జే యు
9491545699

## ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీం పొడిగింపు

### హిమాన్ను శుక్లా, డైరెక్టర్, సమాచార, పౌర సంబంధాల శాఖ

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీం పథకాన్ని 2024-25 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ జూలై 12న జీవో యం.యస్ నెం. 82 ను జారీ చేసినట్లు సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ శ్రీ హిమాన్ను శుక్లా ఒక ప్రకటనలో తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ స్కీం పొడిగింపునకు సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రతిపాదనలు పంపించగా ప్రభుత్వం ఆమోదం తెలిపిందని వివరించారు.

జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు ఏదైనా అనుకోని అనారోగ్యం సంభవించిన ప్రతిసారి రూ. 2 లక్షల వరకు విలువ చేసే వైద్యసేవలు అందుతాయని, ఇలా సంవత్సర కాలంలో ఎన్నిసార్లైనా పరిమితులు లేకుండా ఈ సదుపాయాన్ని అందిస్తారని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ తరహాలో వైద్య సేవలు పొందవచ్చన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ద్వారా పొందే వైద్యసేవల విషయంలో ఎలాంటి ఆదాయ పరిమితులు లేవని, అదే విధంగా నిర్దేశిత చికిత్సలకు సంబంధించి ఉచిత ఓపీ సేవలు పొందవచ్చని ఆయన వివరించారు.

ఈ పథకానికి డా. నందమూరి తారకరామారావు వైద్య సేవ ట్రస్ట్ ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీగా అదే విధంగా సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తాయని ఆయన పేర్కొన్నారు. అక్రిడిటేషన్ పొందిన జర్నలిస్టులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని డైరెక్టర్ హిమాన్ను శుక్లా ప్రకటనలో స్పష్టం చేశారు.

## దివ్యాంగుల రిజర్వేషన్లను అమలయ్యేలా చూస్తాం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దివ్యాంగుల చట్ట ప్రకారం ఫైవ్ పర్సెంట్ రిజర్వేషన్ అమలయ్యేలా చూస్తామని ఆంధ్ర యూనివర్సిటీ కి హిందీ విభాగానికి విచ్చేసిన మిజోరం గవర్నర్ డాక్టర్ కే హరిబాబు గారు తెలియజేశారు ముఖ్యంగా సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ మరియు పెట్రోలియం యూనివర్సిటీ మ్యారి టైం యూనివర్సిటీ మరియు ఐఐఎం విశాఖపట్నం లలో నాన్ టీచింగ్ పోస్టులలో లోకల్ వారికి అవకాశాన్ని కల్పించాలని కోరడం జరిగింది. ఆంధ్రప్రదేశ్లో వివిధ విశ్వవిద్యాలయాలు దివ్యాంగుల రిజర్వేషన్లను ఫోర్ పర్సెంట్ హారిజంటల్ రిజర్వేషన్ వల్ల దివ్యాంగులకు నష్టం వాటిల్లుతుందని అందువలన వర్టికల్ విధానాన్ని అమలు చేసే విధంగా చూడాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది . ఆంధ్ర యూనివర్సిటీ సమస్యలపై స్పందిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ మేనన్ డాక్టర్ దాస్ డాక్టర్ సూరి తదితరులు పాల్గొన్నారు.

## డాక్ యార్డ్ ఉద్యోగులకు అండగా ఉంటాం

### ఎమ్మెల్యే గంటా, గణబాబులకు ఘన సత్కారం





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నేవెల్ డాక్ యార్డ్ కేటిబి ఉద్యోగుల అసోసియేషన్ పెండింగ్ సమస్యల పరిష్కారానికి తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామని విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పి.గణబాబు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. నేవల్ డాక్ యార్డ్ కేటీబీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు, అధ్యక్షులు బత్తుల చిరంజీవి ఆధ్వర్యంలో పలువురు ఉద్యోగులు మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, శాసన సభ్యులు గణబాబు లను శనివారం వారి నివాసంలో మర్యాద పూర్వకముగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులంతా వారికి సింహాద్రినాథుని చిత్రపటాల అందజేసి ఎమ్మెల్యే లను ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వాలపై ఆధారపడకుండా ఉద్యోగులంతా స్వతంత్రంగా డాక్ యార్డ్ కు సంబంధించి సామాజిక భవనం, కళాక్షేత్రం నిర్మించుకోవడం గొప్ప విషయమని అందుకు కృషి చేసిన సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అసోసియేషన్ సభ్యులు సూచించిన సమస్యలను, పెండింగ్లో ఉన్న అన్ని సమస్యలను ప్రభుత్వపరంగా త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కెటిబి అసోసియేషన్ సభ్యులు.సన్యాసిరావు,శ్రీనివాస్, రాజ్‌కుమార్ రమణ,వెంకటేష్, బి. ఎస్.నాయుడు, శ్రీహరి, రాజు, ఇంకా ఇతర కెటిబి సభ్యులు ఉన్నారు.

## ట్యూషన్ కేంద్రాల నిర్వాహకుల ప్రాంతీయ శిక్షణా శిబిరం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 13,14 జూలై రెండు రోజులు ప్రాంతీయ శిక్షణా శిబిరం కంచరపాలెం లో బి. ఎన్. ఆర్ ఫౌండేషన్ లో ఈ రోజు ఉదయం ప్రారంభం అయ్యింది. చదువు అనేది ఒక విద్యార్థిలో అంతర్గతంగా ఉన్న అనేక నైపుణ్యాలను, సృజనాత్మకతను వెలికి తీసేది. అందుకు తరగతి గది ఆయువు. ఉల్లాసంగా, ఉత్సాహంగా బోధన చేసే ప్రక్రియ ద్వారా ఈ సమాజానికి అత్యున్నతమైన వ్యక్తులను, ఉన్నతమైన పౌరలను అందించగలం. కానీ నేడు విద్యార్థులు నాణ్యమైన చదువు లేక నాసిరకమైన విద్యతో ఎందులోనూ నైపుణ్యం చూపలేని స్థితిలో వున్నారు.

అందుకోసమే తలిదండ్రులు స్కూలు అనంతరం ట్యూషన్లకు పంపిస్తున్నారు. అవి కూడా అత్యధిక ఫీజుల తోనూ లేకపోతే కేవలం హెూమ వర్క్ చేసే కేంద్రాలుగా వున్నాయి. పాఠశాల సిలబస్తో పాటు ప్రత్యేకంగా శాస్త్రీయ కోణంలో సిలబస్ ను చెప్పడం, వైజ్ఞానిక, సాంస్కృతిక కార్యక్రమాలను జోడించి విద్యార్థులను విజ్ఞాన వంతులుగా తీర్చిదిద్దడం కోసం వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ 2019 నుంచి ట్యూషన్ సెంటర్లు నిర్వహిస్తున్నది. ఇప్పుడు రాష్ట్ర వ్యాపితంగా ఆంధ్రప్రదేశ్ చిల్డ్రన్స్ క్లబ్స్ ద్వారా ఈ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నది. ఈ కేంద్రాలకు ఆసరా ఛారిటబుల్ సొసైటీ మరియు విశ్వ మానవ సంక్షేమ సంఘం సహకారం అందిస్తున్నాయి.

మొదటి రోజు సెంటర్ల నిర్వహణలో అనుభవాలు, ట్యూషన్ టీచర్స్/ నిర్వాహకుల ప్రాధాన్యత, ఆవశ్యకత, చదువు ఎందుకు? చదువులో కథలు, పద్యాలు ప్రాధాన్యత, చదువులో ఆటలు, పాటలు, డ్యాన్సులు ప్రాధాన్యత ఏమిటి? అనే అంశాలు ఆక్టివిటీస్ ద్వారా నేర్పించడం జరిగింది. కార్యక్రమ నిర్వహణ సతీష్ చేయగా వివిధ అంశాలపై ఎల్లాజి, పార్థ సారధి, నీలవేణి, గణేష్, కృష్ణవేణి, డి. శైలజ, రష్మిక ఇంటరాక్టివ్ సెషన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమములో విశాఖపట్టణం, అల్లూరు సీతారామరాజు, ఏలూరు, కృష్ణా జిల్లాలు ఉన్నాయి.

## ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన ఆక్కు నాయుడు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పెందుర్తి నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే పంచ కర్ల రమేష్ బాబు ను వారి స్వగృహం నందు పరవాడ మండలం తెలుగు యువత అధ్యక్షులు పైల చిన అక్కు నాయుడు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిపిఎస్ గజిట్ నోటిఫికేషన్ తక్షణమే ఉపసంహరించుకోవాలి : ఏపీటీఎఫ్

**శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర ప్రదేశ్ లో ఉద్యోగులకు ఉపాధ్యాయులకు పదవీ విరమణ తర్వాత ఇచ్చే పెన్షన్ ను గ్యారెంటీ పెన్షన్ స్కీం లోకి తీసుకురావడాన్ని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ వ్యతిరేకిస్తుంది. దీనిపై జారీ అయిన గెజిట్ నోటిఫికేషన్ తక్షణమే ఉపసంహరించుకోవాలని ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరింది. గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తానని హామి ఇచ్చి ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, కార్మికులకు మోసం చేస్తూ గ్యారెంటీ పెన్షన్ విధానాన్ని తీసుకొచ్చింది. ఈ విధానం ఇటు ఉద్యోగులకు నష్టపరుస్తూ ప్రభుత్వం పైన తీవ్ర ఆర్థిక భారాన్ని పడేస్తూ కార్పొరేట్ రంగాలకు మేలు చేస్తుంది, కానీ ఉద్యోగులకు ఎంత మాత్రం ఉపయోగపడదు. ఐదేళ్ల ప్రజాసేవకోసం ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేలు, ఎంపీలు పెన్షన్ తీసుకుంటూ, ఆరుగాలం శ్రమిస్తూ జాతి సంపదను సృష్టిస్తూ ప్రభుత్వ పాలసీలను, విధానాలను ప్రజలకు అందుబాటులోకి తీసు కు రావడంలో అహొరాత్రులు శ్రమిస్తున్న ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, కార్మికులకు గ్యారెంటీ పెన్షన్ విధానం పేరుతో భద్రత లేని పదవీ విరమణ అనంతర జీవితంకు గురిచేయడం ఎంత మాత్రము ఆమోదయోగ్యం కాదు. కావున ప్రభుత్వం తక్షణమే ఈ గజట్ నోటిఫికేషన్ ఉపసంహరించుకోవాలి. 2017లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 ని తక్షణం అమలు చేసి 2003 డిఎస్సీ ద్వారా నియామకం అయిన ఉపాధ్యాయులందరినీ తిరిగి పాత పెన్షన్ లోకి పునరుద్ధరించాలి. అలాగే 2004 తర్వాత నియమింపబడ్డ ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు, కార్మికులకు పాత పెన్షన్ విధానాన్ని అమలులోకి తీసుకురావలసినదిగా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ శ్రీకాకుళం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మజ్జి మదన్ మోహన్ మరియు ఎస్ వి అనిల్ కుమార్ డిమాండ్ చేశారు.

## తల్లికి వందనం' పథకం. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం దగా

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు ప్రస్తుతం కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం అమలుకు విడుదల చేసిన జీ.ఓ పై మరియు జగన్ గారిపై అక్రమంగా పెట్టిన కేసుపై స్పందిస్తూ ప్రెస్ నోట్ విడుదల చేయడం జరిగింది.ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా, ప్రతి ఒక్కరికి రూ.15 వేల చొప్పున ఇస్తామని ఎన్నికల ముందు ఆర్భాటంగా, అట్టహాసంగా ప్రచారం చేసిన టీడీపీ కూటమి, అధికారంలోకి వచ్చాక, పథకం అమలులో మరోసారి దగా చేస్తోంది అనిపిల్లలు, తల్లులను పచ్చిగా మోసం చేస్తోంది.అది తల్లికి వందనం కాదు.. పిల్లలు, తల్లులకు పంగనామం అన్నట్లుగా వ్యవహరిస్తూ.. టీడీపీ కూటమి ప్రభుత్వం.. ప్రజలందరినీ వంచనకు గురి చేస్తోంది అని మాజీ ఎమ్మెల్యే జోగారావు అన్నారు.'నీకు పదిహేను, నీకు పదిహేను, నీకు పదిహేను.. ఇంట్లో ఒక్కో పిల్లాడిని చూపిస్తూ.. మా ప్రభుత్వం రాగానే.. ఇలా అందరికీ రూ.15 వేల చొప్పున ఎందరు పిల్లలు ఉంటే, అంత మందికి కలిపి మొత్తం.. రూ.45 వేలు, రూ.60 వేలు, రూ.75 వేలు ఇస్తామంటూ.. చంద్రబాబు మొదలు.. పార్టీ నాయకులు, కూటమిలో ఉన్న జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ సైతం తల్లికి వందనం పథకంపై ఆర్భాటంటా ప్రచారం చేశారు. టీడీపీ గొప్పగా చెప్పుకున్న 'సూపర్ సిక్స్'లో కూడా పథకాన్ని చూపారు. కానీ ఇప్పుడు ఆ సూపర్ సిక్స్‌నే ప్రస్తావించడం లేదు.తల్లికి వందనం అమలుపై ఇటీవల జీఓ:29 జారీ చేసిన ప్రభుత్వం, అందులో ప్రతి పిల్లాడికి అని కాకుండా, ప్రతి తల్లికి రూ.15 వేలు ఇస్తామంటూ ప్రకటించింది. దీన్ని ప్రస్తావిస్తూ.. అసలు పథకాన్ని ఎలా అమలు చేయాలనుకుంటున్నారో సమాధానం చెప్పాలని వైయస్సార్‌సీపీ ఎన్నిసార్లు ప్రశ్నించినా, ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందనా లేదు. ఎవరూ నోరు మెదపడం లేదు.చీటికీ మాటికీ ట్వీట్లతో విరుచుకుపడే నారా లోకేష్ కానీ, ఎన్నికల ముందు ప్రచారంలో పథకం గురించి గొప్పగా చెప్పిన జనసేన అధినేత, ఇప్పుడు డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ కానీ.. ఒక్కమాట మాట కూడా మాట్లాడడం లేదు.దీంతో పూర్తిగా అఫెన్స్‌లో పడిన ప్రభుత్వం.. ఎటూ సమాధానం చెప్పలేక, విద్యా శాఖ నుంచి ఒక నోట్



విడుదల చేసింది. తల్లికి వందనం పథకానికి సంబంధించి, కొత్త మార్గదర్శకాలతో ఆదేశాలు జారీ చేస్తామని, ఇప్పుడు పథకంలో ఆధార్ లింక్ కోసమే, ఈ జీఓ ఇచ్చామని అందులో చెప్పుకొచ్చారు. విచిత్రం ఏమిటంటే.. ప్రతి పథకాన్ని ఆధార్‌తో లింక్ చేస్తూ, అర్హులైన ఏ ఒక్కరూ మిస్ కాకుండా, పూర్తి పారదర్శకంగా అన్నింటినీ అమలు చేసి చూపింది వైయస్సార్‌సీపీ ప్రభుత్వం.ఇది గత అయిదేళ్లుగా అందరూ చూసిందే. అయినా విచిత్రంగా ఇప్పుడు తల్లికి వందనం పథకంలో లబ్ధి కావాలంటే, ఆధార్‌తో లింక్ కోసమే జీఓ ఇచ్చామని చెప్పడం ఒక జోక్.మేనిఫెస్టోకు కట్టుబడి ఉండకపోవడం, ఇచ్చిన మాట తప్పడం, పథకాలు అమలు చేయకపోవడం, ప్రశ్నిస్తే దబాయించడం, ఎదురు దాడి చేయడం.. ఆనవాయితీగా ఉన్న తెలుగుదేశం.. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో.. తల్లికి వందనం పథకం అమలు విషయంలో కూడా అదే ధోరణి చూపుతోంది.ఎందుకంటే.. వైయస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేపిన అమ్మ ఒడి పథకం కాపీనే ఈ 'తల్లికి వందనం'. పథకానికి సంబంధించి ఇప్పటికే స్పష్టమైన విధి విధానాలు ఉన్నాయి.ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, పథకంలో అర్హులైన కొత్త పిల్లలను చేర్చాలి. పథకాన్ని పక్కాగా అమలు చేయాలి. కానీ, పథకానికి పంగనామం పెట్టడం కోసమే.. జీఓ:29 ఇచ్చి.. దాన్ని సమర్థించుకోవడం కోసం.. ఇప్పుడు ఏదేదో చెబుతోంది.అదే జగన్ ఉండి ఉంటే.. ఇప్పటికే 'అమ్మ ఒడి' వచ్చి ఉండేది కదా ఎందు కంటే, అధికారంలోకి వచ్చినప్పటి నుంచి, అంతకు ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి పథకాన్ని పక్కాగా అమలు చేసింది వైయస్సార్‌సీపీ ప్రభుత్వం.వరసగా నాలుగేళ్లు క్రమం తప్పకుండా, అర్హులైన ఏ ఒక్కరూ మిస్ కాకుండా, పథకాన్ని అమలు చేసి చూపింది.అందుకు ఈ లెక్కలు, గణాంకాలే పక్కా ఆధారాలు:

2019-20 విద్యా సంవత్సరం: 2020, జనవరి 9న పథకం అమలు. అప్పుడు ప్రయోజనం పొందిన విద్యార్థులు- 81,72, 244. వారి కోసం 42,33,088 తల్లుల ఖాతాల్లో జమ చేసిన మొత్తం రూ.6349.6 కోట్లు.2020-21 విద్యా సంవత్సరం: 2021, జనవరి 11న పథకం అమలు. అప్పుడు ప్రయోజనం పొందిన విద్యార్థులు- 83,76, 020. వారి కోసం 44,48,865 తల్లుల ఖాతాల్లో జమ చేసిన మొత్తం రూ.6673.4 కోట్లు.2021-22 విద్యా సంవత్సరం: 2022, జూన్ 27న పథకం అమలు. అప్పుడు ప్రయోజనం పొందిన విద్యార్థులు- 82,06,302. వారి కోసం 42,62,419 తల్లుల ఖాతాల్లో జమ చేసిన మొత్తం రూ.6393.6 కోట్లు.2022-23 విద్యా సంవత్సరం: 2023, జూన్ 28న పథకం అమలు. అప్పుడు ప్రయోజనం పొందిన విద్యార్థులు 83,15,341. వారి కోసం 42,61,965 తల్లుల ఖాతాల్లో జమ చేసిన మొత్తం రూ.6392.94 కోట్లు.అలా, నాలుగేళ్లలో, నాలుగు విడతల్లో అమ్మ ఒడి పథకంలో శ్రీ వైయస్ జగన్ ప్రభుత్వం చేసిన వ్యయం అక్షరాలా రూ.26,067.30 కోట్లు.కాగా, 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి, 43 లక్షల తల్లుల ఖాతాల్లో.. గత వేసవి సెలవుల తరవాత, గత జూన్ 12న పాఠశాలలు తిరిగి ప్రారంభం కాగానే, అదే నెల (2024 జూన్) చివరి వారంలో రూ.15 వేల చొప్పున.. మరో రూ.6400 కోట్లు జమ చేయడానికి ప్రభుత్వం సిద్ధమైంది.కానీ ప్రజలను మోసం చేయడం, దగా చేయడం, ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడమే పద్ధతిగా ఉన్న టీడీపీ.. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో కూడా సరిగ్గా అదే చేస్తోంది. తల్లికి వందనం కాదు.. పిల్లలు, తల్లులందరికీ పంగనామాలు పెడుతూ.. మరోసారి అందరినీ పచ్చిగా మోసం చేసేందుకు సిద్ధమైంది.చంద్రబాబు అంటేనే అబద్ధం, మోసం, దగా. ఆయన నడిచి వస్తున్నాడంటే.. ఆరడుగుల వంచన నడిచి వస్తున్నట్లుగా ఉంటుంది.అలాంటి చంద్ర బాబు, తాను మారానని నక్క వినయంతో చెప్పగానే.. నమ్మిన కొందరు అటు మొగ్గు చూపారు.కానీ చంద్రబాబు అంటేనే పచ్చి మోసం, అబద్ధం అని మరోసారి తేటతెల్లమైంది. నయ వంచనకు మారుపేరు చంద్రబాబు అని మళ్లీ రుజువైంది. బాబు ఎప్పటికీ మారడన్నది అందరికీ అర్థమైంది.

**జగన్‌గారిపై అక్రమ కేసు:**

సాక్షాత్తూ సుప్రీంకోర్టు తప్పు పట్టినా, అప్పటి ఎంపీ రఘురామ ఫిర్యాదులో వాస్తవం లేదని తేల్చి చెప్పినా, ఆ కేసు అప్పుడే కొట్టివేసినా.. మళ్లీ ఈ ప్రభుత్వం నిస్సిగ్గుగా, మూడేళ్ల తర్వాత సీనియర్ ఐపీఎస్‌లతో పాటు, జగన్‌గారిపైనా, డాక్టర్‌పైనా కేసు నమోదు చేసింది.ఎవరి సంతోషం కోసమో.. ఎవరిని ఇబ్బంది పెట్టడం కోసమో.. అన్నట్లుగా మూడేళ్ల తర్వాత కేసు నమోదు చేశారు. కేవలం దురుద్దేశం, రాజకీయ కక్షతోనే కేసు నమోదు చేశారు.అలా రాష్ట్రంలో పోలీసులు ఓ కొత్త సంప్రదాయానికి తెర తీశారు. ఇది ఏ మాత్రం సమంజసం కాదు. భవిష్యత్తులో అది వారికే ఇబ్బందిగా మారుతుందన్నది సుస్పష్టం.పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసి పుచ్చినా, మూడేళ్ల తర్వాత మళ్లీ రఘురామ ఫిర్యాదు చేస్తే, అందులో ప్రస్తావించిన వారందరిపైనా ఇప్పుడు కేసు నమోదు చేయడం ఎంత వరకు సబబు అసలు ఈ కేసులో జగన్ ఎలా ముద్దాయి అవుతారు. ఇంతకన్నా తప్పుడు కేసు మరొకటి ఉండదు.పాలించే వ్యక్తి మారితే రాజ్యాధికారం కూడా మారుతుందా ఆ వ్యక్తికి వంత పాడుతుందా. అసలు చట్టం, న్యాయం, ప్రాథమిక సూత్రాలు ఏంటి. గతంలో ఈ కేసులో గతంలో సుప్రీంకోర్టు ఏం చెప్పింది?. 77 రోజుల తర్వాత సాక్షులను విచారించడమే సరికాదని తేల్చి చెప్పింది. మరి అలాంటప్పుడు మూడేళ్ళ తర్వాత విచారిస్తే ఏం జరుగుతుంది.ఈ కేసులో మరో ట్విస్ట్ ఏమిటంటే.. రఘురామ ఫిర్యాదు మీద, న్యాయసలహా తీసుకున్నామని పోలీసులు చెబుతున్నారు.రఘురామ గత నెల 11న ఈమెయల్ ద్వారా గుంటూరు ఎస్పీకి ఫిర్యాదు చేస్తే.. అంతకు ఒక రోజు ముందే.. అంటే జూన్ 10వ తేదీనే.. పోలీసులు లీగల్ ఒపీనియన్‌కు రాశారు.అంటే రఘురామ ఫిర్యాదు చేస్తారని పోలీసులు ముందుగానే కల గన్నారా ఫిర్యాదు రిపోర్టు రాక ముందే లీగల్ ఒపీనియన్‌కు ఎలా రాశారు.దీనికి సమాధానం చెప్పగలరా..అంటూ ప్రస్తుత ప్రభుత్వ చర్యలను ఖండిస్తూ మాజీ జోగారావు ప్రెస్ నోట్ విడుదల చేస్తూ మీడియా ద్వారా ఖండించడం జరిగింది.

# సినిమా



## కమల్ హాసన్.. ఇండియన్ 2 రెమ్యునరేషన్ ఎంత?



యూనివర్సల్ యాక్టర్ కమల్ హాసన్ తాజాగా ఇండియన్ 2 మూవీతో ప్రేక్షకుల ముందుకి వచ్చారు. శంకర్ దర్శకత్వంలో 1996లో వచ్చిన ఇండియన్ కి సీక్వెల్ గా ఈ చిత్రం తెరకెక్కింది. భారీ బడ్జెట్‌తో లైకా ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని నిర్మించింది. జూలై 12న రిలీజ్ అయిన ఇండియన్ 2 సినిమాకి మిశ్రమ రివ్యూలు వచ్చాయి. విక్రమ్ లాంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత కమల్ హాసన్ నుంచి వచ్చిన మూవీ కావడంతో ఫాన్స్ కాస్త ఎక్స్పెక్టేషన్ పెట్టుకున్నారు. అలాగే శంకర్, కమల్ హాసన్ కాంబినేషన్ లో వచ్చిన ఇండియన్ సినిమాకి సీక్వెల్ కావడం కూడా ఇండియన్ 2 పైన హైప్ పెరిగింది. నిజానికి ఈ సినిమాని 2017లో శంకర్ అనౌన్స్ చేశారు. తర్వాత కొంతకాలం షూటింగ్ కూడా జరిగింది. అయితే ఏవో కారణాలవల్ల మధ్యలో ఆగిపోయింది. మరల 2022లో తిరిగి ఈ సినిమా రెగ్యులర్ షూట్ స్టార్ట్ చేశారు. 28 ఏళ్ల తర్వాత బ్లాక్ బస్టర్ హిట్ మూవీకి సీక్వెల్ అనే హైప్ తప్ప ఇండియన్ 2 పెద్దగా జనాల్లోకి వెళ్ళలేదు అని చెప్పాలి. అయితే శంకర్ ఇండియన్ 2 తో పాటు ఇండియన్ 3 కూడా కంప్లీట్ చేశాడంట. ఈ విషయాన్ని ఇప్పటికే అధికారికంగా కన్ఫర్మ్ చేశారు. ఇండియన్ 2 రిలీజ్ అయిన ఆరు నెలల తర్వాత ఇండియన్ 3 థియేటర్స్ లోకి వస్తుందని నిర్ధారించారు. ఇదిలా ఉంటే ఈ సినిమా రెండు భాగాలకు కలిపి 500 కోట్ల వరకు బడ్జెట్ అయినట్లు కోలీవుడ్ సర్కిల్ లో వినిపిస్తోంది. ఒక్కో పార్ట్ మీద 250 కోట్ల బడ్జెట్ పెట్టారంట. కమల్ హాసన్ రెండు భాగాలకు కలిపి 150 కోట్ల పారితోషికం తీసుకున్నట్లు ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తోంది. ఒక్కో పార్ట్ కోసం 75 కోట్ల వరకు చార్జ్ చేసినట్లు తెలుస్తోంది. ఓ విధంగా కమల్ హాసన్ కెరియర్ లోని హైయెస్ట్ రెమ్యూనరేషన్ ఇండియన్ సిరీస్ కోసం తీసుకున్నారని దీనిని బట్టి చెప్పొచ్చు. విక్రమ్ సినిమా కోసం 50 కోట్లు ఛార్జ్ చేశారు. కల్కి మూవీలో నెగిటివ్ రోల్ కోసం 20 కోట్ల వరకు ఇచ్చారు. ఇదిలా అనే ఇప్పుడు ఇండియన్ 2 రిజల్ట్ చూస్తే తేడా కొట్టేలా కనిపిస్తోంది. అదే జరిగితే నిర్మాతకు భారీ నష్టాలు తప్పవని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే లైకా ప్రొడక్షన్స్ కి పొన్నియన్ సెల్వన్ సిరీస్ తో పాటు, లాల్ సలామ్ సినిమాకు భారీ నష్టాలు వచ్చినట్లుగా కోలీవుడ్ సర్కిల్ లో ప్రచారం నడుస్తోంది. ఇప్పుడు ఇండియన్ 2 ఫలితం తేడా కొడితే కచ్చితంగా హెవీ డ్యామేజ్ జరగడం ఖాయం అనే మాట వినిపిస్తోంది. ఇక కమల్ హాసన్ చేతిలో కల్కి 2898 ఏడీ, థగ్ లైఫ్ సినిమాలు ఉన్నాయి. మణిరత్నం దర్శకత్వంలో సుమారు మూడు దశాబ్దాల తర్వాత థగ్ లైఫ్ సినిమా కమలహాసన్ చేస్తున్నారు.

## చీరకట్టులో అనసూయ అందం.. స్టన్నింగ్ లుక్



తెలుగు బుల్లితెరపై యాంకర్‌గా తిరుగులని ఇమేజ్ సొంతం చేసుకున్న అందాల భామ అనసూయ. ఈ బ్యూటీ న్యూస్ రీడర్‌గా కెరియర్ స్టార్ట్ చేసి తరువాత జబర్దస్త్ కామెడీ షోద్వారా యాంకర్ గా బుల్లితెరపై ప్రస్థానం మొదలు పెట్టింది. అక్కడి నుంచి వెనక్కి తిరిగి చూసుకునే అవకాశం లేకుండా స్టార్ యాంకర్‌గా అనసూయ తన ఇమేజ్ పెంచుకుంది. క్షణం సినిమాతో వెండితెరపైకి నటిగా అడుగుపెట్టి మొదటి సినిమాతోనే విమర్శకులు ప్రశంసలు సొంతం చేసుకుంది. రామ్ చరణ్ రంగస్థలం సినిమా అనసూయ కి ఏకంగా స్టార్ యాక్టర్‌గా ఇమేజ్ తీసుకొచ్చింది. ఆ తర్వాత నటిగా వరుస అవకాశాలు అందుకుంటూ దూసుకుపోతుంది. పుష్ప సినిమాలో కీలక పాత్రలో కనిపించిన అనసూయ ఆ చిత్రానికి సీక్వెల్ గా వస్తున్న పుష్ప ది రూల్ మూవీలో కూడా నటించింది. అలాగే మరికొన్ని సినిమాలు ఆమె చేతిలో ఉన్నాయి. కేవలం తెలుగులోనే కాకుండా ఇతర భాషలలో కూడా అనసూయ నటిగా మంచి అవకాశాలు సొంతం చేసుకుంటుంది. అనసూయ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా తన ఇన్స్టాగ్రామ్ లో అప్డేట్స్ షేర్ చేస్తూ వస్తోంది. ముఖ్యంగా తన ఫ్యామిలీతో కలిసి వెళ్లే వెకేషన్ కి సంబంధించిన ఫోటోలను అనసూయ షేర్ చేస్తూ ఉంటుంది. అలాగే తనపైన ఎవరైనా వ్యక్తిగతంగా విమర్శలు చేస్తే వెంటనే ఇన్స్టాగ్రామ్ లో రియాక్ట్ అవ్వడం అనసూయ నైజం. అనసూయ ముక్కుసూటిగా తనదైన వ్యక్తిత్వాన్ని ప్రదర్శిస్తూ విశేషంగా అభిమానులను సొంతం చేసుకుంది. అలాగే ఎప్పటికప్పుడు గ్లామరస్ ఫోటోలను కూడా ఇన్స్టాగ్రామ్ లో షేర్ చేస్తూ ఉంటుంది. ఇదిలా ఉంటే తాజాగా ఈ బ్యూటీ అనంతపురంలో సౌత్ ఇండియన్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి వెళ్ళింది. ఈ సందర్భంగా అక్కడ దిగిన ఫోటోలను అనసూయ ఇన్స్టాగ్రామ్ లో పంచుకుంది. ఈ ఫోటోలలో చక్కని చీరకట్టుతో అందంగా ముస్తాబై అనసూయ కనిపించడం విశేషం. ఆమె లుక్స్ ఫ్యాన్స్ ని సర్ప్రైజ్ చేస్తున్నాయి. హీరోయిన్స్ కి సైతం పోటీ ఇచ్చే అందంతో అనసూయ ఈ ఫోటోలలో మెరిసిపోతోందనే మాట నెటిజన్ల నుంచి వినిపిస్తోంది. అందానికి ఆభరణంగా ఆమె రూపం ఉందని ఫ్యాన్స్ పొగుడుతూ కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫోటోలు కాస్తా ఇప్పుడు వైరల్ అయ్యాయి. ఇక ప్రస్తుతం అనసూయ పుష్ప 2 సినిమాతో పాటు మరో రెండు సినిమాలతో బిజీగా ఉంది. అలాగే వెబ్ సీరీస్ లలో కూడా నటిస్తోంది.

## మంచు విష్ణు.. ఆ రూట్లో ఎన్టీఆర్ కంటే ఎక్కువ ఫాలోయింగ్!





టాలీవుడ్ లో టాప్ 5 స్టార్స్ పేర్లు తీసుకుంటే అందులో కచ్చితంగా జూనియర్ ఎన్టీఆర్ ఉంటాడు. ఆర్ఆర్ఆర్ సినిమా తర్వాత జూనియర్ ఎన్టీఆర్ ఇమేజ్ పాన్ ఇండియా లెవల్ కి రీచ్ అయ్యింది. అందులో బాలీవుడ్ దర్శకుడు అయాన్ ముఖర్జీ ఏరికోరి మరి వార్ 2 సినిమాలో ఒక లీడ్ కోసం ఎన్టీఆర్ ని తీసుకున్నారు. హృతిక్ రోషన్ తో సమానమైన క్యారెక్టర్ ని తారక్ కి ఇచ్చారు. నెక్స్ట్ ప్రశాంత్ నీల్ భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా మూవీ తారక్ తో చేయబోతున్నాడు. సినిమాల పరంగా చూసుకుంటే టాలీవుడ్ లో ప్రభాస్ తర్వాత టాప్ లో ఉన్న పాన్ ఇండియా స్టార్స్ అంటే రామ్ చరణ్, జూనియర్ ఎన్టీఆర్ పేర్లు మాత్రమే వినిపిస్తాయి. ఆయన నెక్స్ట్ సినిమాల లైన్ అప్ కూడా చాలా స్ట్రాంగ్ గా ఉండబోతోంది. లార్జర్ దెన్ లైఫ్ లాంటి యూనివర్సల్ కథలకి తారక్ ప్రాధాన్యత ఇస్తున్నారు. అలాంటి కథలు తన దగ్గరకి వచ్చి నచ్చితే చేయడానికి ఒకే చెబుతున్నాడు. అయితే సోషల్ మీడియా పరంగా చూసుకుంటే తారక్ అంత యాక్టివ్ గా ఉండడు. ఇక మరోవైపు సోషల్ మీడియాలో ఇన్ స్టాగ్రామ్ లో ఫాలోవర్స్ పరంగా మంచు విష్ణు కంటే తారక్ వెనుకబడి ఉన్నాడని చెప్పొచ్చు. మంచు విష్ణుకి 8 మిలియన్ ఫాలోవర్స్ ఉంటే జూనియర్ ఎన్టీఆర్ కి 7.5 మిలియన్ మాత్రమే ఉన్నారు. సోషల్ మీడియాలో మంచు విష్ణు గురించి ఏదో ఒక ట్రెండ్ నడుస్తూ ఉంటుంది. తారక్ గురించి మూవీ రిలీజ్ అయినపుడు తప్ప మిగిలిన సమయాలలో పెద్దగా బజ్ ఉండదు. అలాగే మంచు విష్ణు ఇన్ స్టాగ్రామ్ లో చాలా యాక్టివ్ గా ఉంటాడు. రెగ్యులర్ గా ఏదో ఒక అప్డేట్ ని షేర్ చేస్తూ తన ఫ్యాన్స్ కి అందుబాటులో ఉంటాడు. అయితే తారక్ మూవీస్ ప్రమోషన్స్ కోసం తన ఇన్ స్టాగ్రామ్ ఎకౌంట్ ఎక్కువగా వాడుతూ ఉంటాడు. అప్పుడప్పుడు ఫ్యామిలీ వెకేషన్ కి సంబందించిన ఫోటోలని షేర్ చేసుకుంటాడు. షూటింగ్ ల సమయంలో అయితే సోషల్ మీడియాలో తారక్ కంప్లీట్ సైలెంట్ మోడ్ లోకి వెళ్ళిపోతాడు. ఈ కారణంగా తారక్ కి ఇన్ స్టాగ్రామ్ లో ఫాలోవర్స్ తక్కువ ఉన్నారని చెప్పొచ్చు. ఇదిలా ఉంటే మంచు విష్ణు కూడా ఇప్పుడు కన్నప్ప సినిమాని భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా చేస్తున్నాడు. యాక్షన్ అండ్ డివోషనల్ కలగలిసిన చిత్రంగా కన్నప్ప మూవీ తెరకెక్కుతోంది. ఈ సినిమాలో డార్లింగ్ ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్ లాల్, శివరాజ్ కుమార్ లాంటి స్టార్స్ కీలక పాత్రలలో నటించారు. దీంతో కన్నప్ప సినిమాపై హైప్ క్రియేట్ అయ్యి ఉంది.

## దసరాకి బొమ్మ పేలాల్సిందే అంటున్నారా?




సూపర్ స్టార్ రజనీకాంత్ 170వ చిత్రం వెట్టేయాన్ జ్ఞాన్ వేల్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. ఇక సినిమాపై ఎలాంటి అంచనాలున్నాయో చెప్పాల్సిన పనిలేదు. జైభీమ్ సినిమాతో జ్ఞాన్ వేల్ రేంజ్ మారిపోయింది. గొప్ప సందేశాత్మక చిత్రాన్ని తెరకెక్కించి విమర్శకుల ప్రశంసలందుకున్నారు. ఈ సక్సెస్ చూసి రజనీకాంత్ పిలిచి మరీ అవకాశం ఇచ్చారు. దీంతో ఇద్దరు పెద్ద సంచలనం చేస్తున్నారా? అంచనాలు అభిమానుల్లో బలంగా కనిపిస్తున్నాయి. ఫస్ట్ లుక్ పోస్టర్..ఇతర ప్రచార చిత్రాలతో సినిమాకి మంచి బజ్ క్రియేట్ అయింది. అయితే ఇంతవరకూ సినిమా రిలీజ్ తేదీ మాత్రం ప్రకటించలేదు. షూటింగ్ పూర్తిచేసుకున్నా రిలీజ్ తేదీపై క్లారిటీ లేకపోవడం ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో రిలీజ్ తేదీపై రజనీకాంత్ అల్టిమేటం జారీ చేసినట్లు తెలుస్తోంది. ఎట్టి పరిస్థితుల్లో చిత్రాన్ని దసరా కానుకగా ఆక్టోబర్ లో రిలీజ్ చేయాలని అన్నారుట. అప్పటికల్లా అన్ని పనులు పూర్తి చేసి నెల రోజుల ముందుగానే సినిమాని జనాల్లోకి తీసుకెళ్లేలా ప్రచార కార్యక్రమాలు కూడా చేద్దామని ప్రామిస్ చేసారుట. ప్రస్తుతం టీమ్ ఈ రిలీజ్ తేదీపైనే పనిచేస్తున్నట్లు సమాచారం. సూపర్ స్టార్ చెప్పారంటే చేయాల్సిందే. అందులో ఎలాంటి మార్పు ఉండదు. సినిమాపై రజనీకాంత్ ఇంత పట్టుదలతో ఉన్నారంటే? వెట్టేయాన్‌తో ఏదో మ్యాజిక్ చేయబోతున్నారు? అన్న అంచనాలు మరింత బలపడుతున్నాయి. ప్రస్తుతం చెన్నైలోనే పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. వాటిని వీలైనంత త్వరగా పూర్తి చేసే అవకాశం ఉంది. అంటే చిత్ర యూనిట్ కి గట్టిగా మూడు నెలల సమయం చేతిలో ఉంది. ఈలోగా అన్ని ముగించుకుని రజనీ ముందుకు వెళ్లాలి. ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్ నిర్మిస్తోంది.

## బిగ్‌బాస్ 8 లీక్.. ఆ అందాల యాంకర్ ఇన్



తెలుగు బుల్లి తెర ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న బిగ్ బాస్ సీజన్ 8 కి సంబంధించిన కంటెస్టెంట్స్ ఎంపిక ప్రక్రియ సాగుతోంది. ఇప్పటికే చాలా మంది కంటెస్టెంట్స్ ఫైనల్ అయ్యారు. సోషల్ మీడియా సెలబ్రిటీలతో పాటు బుల్లి తెర మరియు వెండి తెర నుంచి కూడా ఈసారి ఎక్కువ మందిని తీసుకుంటారని తెలుస్తోంది. ఇక ప్రతిసారి బుల్లి తెర యాంకర్ కి ఛాన్స్ ఇస్తూ వస్తున్న బిగ్ బాస్ నిర్వాహకులు ఈసారి ఆ స్థానంను అందాల యాంకర్ వర్షిణి భర్తీ చేయబోతున్నట్లుగా తెలుస్తోంది. అంతే కాకుండా యూట్యూబర్ గా మంచి పేరు తెచ్చుకుని, ఇంటర్వ్యూలతో ఫేమస్ అయిన నిఖిల్ ను కూడా ఈసారి బిగ్ బాస్ వారు సంప్రదించారట. ఇక బర్రెలక్క, అమృత ప్రణయ్ తో పాటు కుమారీ ఆంటీ కి కూడా ఛాన్స్ దక్కిందనే వార్తలు వస్తున్నాయి. నాగార్జున ఇప్పటికే కొత్త సీజన్ కి సంబంధించిన అగ్రిమెంట్ పై సైన్ చేయడం జరిగింది. మరో వైపు కొత్త సీజన్ కి సెట్ నిర్మాణం కూడా జరుగుతుందని మా టీవీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ఆగస్టు చివరి వారం లేదా సెప్టెంబర్ లో బిగ్ బాస్ సీజన్ 8ను ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. కంటెస్టెంట్స్ విషయంలో గత సీజన్ లో మాదిరిగా చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సీజన్ 1 తర్వాత మళ్లీ ఆ స్థాయి సక్సెస్ ను సీజన్ 7 దక్కించుకుంది. సీజన్ 7 విజయానికి ప్రధాన కారణం కంటెస్టెంట్స్.. అందుకే ఎంతో మంది ప్రముఖ సెలబ్రిటీలను కొత్త సీజన్ కి తీసుకుంటున్నారని తెలుస్తోంది. అన్ని వర్గాల వారిని ఆకట్టుకునే విధంగా బిగ్ బాస్ సీజన్ 8 ఉండే విధంగా కాన్సెప్ట్ ను ప్లాన్ చేస్తున్నారట.

# కాలువలో పడేశారా..? పాతిపెట్టారా..?



నంద్యాల జిల్లా ముచ్చుమర్రిలో అత్యాచారం, హత్యకు గురైన బాలిక ఘటన మిస్టరీగా మారింది. ఏడు రోజులైనా బాలిక డెడ్‌బాడీ ఆచూకీ దొరకడం లేదు. దాంతో.. బాలిక కోసం సెర్చింగ్ ఆపరేషన్స్ కొనసాగుతున్నాయి. ప్రధానంగా.. పగిడ్యాల మండలం మొత్తం జల్లెడ పడున్నారు పోలీసు లు. ఈ నెల 7న పార్కులో ఆడు కుంటున్న బాలికను ఎత్తు కెళ్లి అత్యాచారం చేసి చంపే శారు ముగ్గురు మైనర్లు. ఎవరికీ అనుమానం రాకుండా స్పాట్ లో క్షుద్రపూజలు చేసినట్లు ఆనవాళ్లు క్రియేట్ చేశారు. ఈ ఘోరం జరిగిన రెండ్రోజుల తర్వాత ముగ్గురు మైనర్లను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. వాళ్లిచ్చిన సమాచారం మేరకు బాలిక డెడ్‌బాడీ కోసం మూడ్రోజులపాటు కాలువలో గాలించారు పోలీసులు.

ఇదిలావుంటే.. ఏడు రోజులైనా బాలిక డెడ్‌బాడీ ఆచూకీ లభ్యం కాకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసులకు నిందితులు తప్పుడు సమాచారం ఇచ్చారా?.. అనే ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. ఈ క్రమంలోనే.. మరో ట్విస్ట్ నెలకొంది. కేసు దర్యాప్తులో భాగంగా.. మైనర్లతోపాటు వారి తల్లిదండ్రులను విచారించారు పోలీసులు. అయితే.. హత్య తర్వాత బాలికను కాలువలోకి తోసేశామని నిందితులు చెప్తుంటే.. వారి పేరెంట్స్ మాత్రం బాలికను శ్మశాన వాటికలో పాతిపెట్టారని చెప్పడం షాకిచ్చింది.

ఇక.. నిందితుల పేరెంట్స్ చెప్పిన కోణంలోనే ముచ్చుమర్రితోపాటు.. కొణిదెల, వనములపాడు గ్రామాల్లోని శ్మశాన వాటికల్లో తనిఖీలు మొదలు పెట్టారు. అవసరమైతే పాతిపెట్టినట్లుగా అనుమానం వచ్చిన ప్రదేశాల్లో తవ్వకాలు చేపట్టాలని భావిస్తున్నారు పోలీసులు. ఇప్పటివరకూ కాలువలో గాలించిన పోలీసులు.. ఇప్పుడు బాలిక డెడ్‌బాడీ కోసం శ్మశానవాటికల్లో తనిఖీలు చేపట్టారు.

# బిల్లబంధ ఎక్కడ ?



**అనధికార లే అవుట్లపై చర్యలేవి ?**

**పార్వతీపురం పట్టణ సిపిఎం కమిటి లే అవుట్ ను పరిశీలన!**

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లాకేంద్రంలో గ్రేడ్ వన్ మున్సిపాలిటీలో సౌందర్య నారాయణమూర్తి నగర్ కు పరమేశ్వరి లే అవుట్కు మధ్యన వెలసిన లే అవుట్ నుపట్టణ సిపిఎం కార్యదర్శి గొర్లి వెంకటరమణ,కమిటీ సభ్యులు పాకల సన్యాసిరావు, బంకురు సూరిబాబు,సంచాన ఉమా పరిశీలన చేసారు.ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ ఇక్కడ పరిశీలన చేసిన లే అవుట్ మున్సిపాలిటీ వారి అనుమతులు లేవని, బిళ్ళ బందను కప్పేసి లే అవుట్ వేసారని కొన్ని పత్రికల్లో వార్తలు వచ్చాయని, ప్రజా ప్రతినిధులకు,అధికారులకు లక్షలాది రూపాయలు అందాయని అందికే మున్సిపాలిటి,రెవిన్యు,ఇరిగేషన్ డిపార్ట్ మెంట్లు చర్యలు చేపట్టడం లేదని ప్రజల్లో చర్చ జరుగుతుందని ఇందులో భాగంగా పరిశీలన చేసామని అన్నారు.

బిల్లబంద సర్వే నెంబరు:-119/12 లో 38 సెంట్లు120/2 లో 50 సెంట్లువెరసి :-88 సెంట్లుమరియు గోపసాగరం చెరువు నుండి,బిల్లబంద గోర్జ సర్వే నెంబరు:-123 లో 32 సెంట్లు124 లో 54 సెంట్లు

బిల్లబంద,గోర్జ కలిపి 1.74 సెంట్లు ప్రభుత్వానిది చూపించా ల్సిన బాధ్యత అధికారులదేనని అన్నారు త్వరలో దీనిపై కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు.సిపిఎం అభిమాని చొక్కాపు వెంకట రమణ పాల్గొన్నాడు.

# కలిసి పని చేద్దాం... ప్రజలకు మెరుగైన సేవలందిద్దాం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అందరం కలిసి సమష్టిగా పని చేద్దామని.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిద్దామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం కేజీహెచ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. సి.టి., ఎం.ఆర్.ఐ. స్కానింగ్ సెంటర్లను పరిశీలించారు. అక్కడ అందుతున్న సేవలపై ఆరా తీశారు.

పర్యటనలో భాగంగా సూపరింటెండెంట్ కార్యాలయ పరిధిలోని సమావేశ మందిరంలో కేజీహెచ్ లోని వివిధ విభాగాల అధిపతులతో సమావేశమయ్యారు. అక్కడున్న పరిస్థితులను తెలుసుకున్నారు. కేజీహెచ్ లోని వార్డులు, ఇన్ పేషంట్స్, ఔట్ పేషెంట్స్, మందుల వినియోగం, ఉద్యోగుల సంఖ్య తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో భాగస్వామ్యమైన కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. కె. శివానంద, ఏఎంసి ప్రిన్సిపాల్ జి. బుచ్చి రాజు అక్కడి పరిస్థితుల గురించి వివరించారు. కేజీ హెచ్ ద్వారా ఉత్తరాంధ్ర జిల్లా లలోని ప్రజలకు అందు తున్న సేవలపై కూలంకషంగా చెప్పారు.

ఈ సందర్భంగా వైద్యాధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. అందరూ సమయపాలన పాటించాలని, ప్రజలు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. బాధ్యతగా పని చేయాలని, అందరూ సమన్వయంతో వ్యవహరించాలని చెప్పారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని వాటి పరిష్కారానికి వీలైనంత త్వరగా పరిష్కారం చూపుతానని అన్నారు. కేజీహెచ్ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని, వైద్యులకు అన్ని విధాలుగా సహకరిస్తానని పేర్కొన్నారు.

సమావేశంలో కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. కె. శివానంద, ఏఎంసి ప్రిన్సిపాల్ జి. బుచ్చిరాజు, వివిధ విభాగాల హెచ్.ఓ.డి.లు, ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

# డిజిటల్ సాధనాల ద్వారా ఆంగ్ల భాషను మాస్టరింగ్ చేయడంపై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** దాడి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీకి చెందిన బేసిక్ సైన్సెస్ మరియు హ్యూమానిటీస్ విభాగం సమగ్ర ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్ డి పి) "ఇంగ్లీష్ భాషా నైపుణ్యాలను మెరుగుపరచడానికి డిజిటల్ టూల్స్ మాస్టరింగ్" పై దృష్టి సారించింది. ఇన్‌స్టిట్యూట్‌లోని ఫ్యాకల్టీ సభ్యులలో మెరుగైన ఆంగ్ల భాషా నైపుణ్యాన్ని పెంపొందించడానికి అధ్యాపకులను సరికొత్త డిజిటల్ సాధనాలు మరియు వ్యూహాలతో సన్నద్ధం చేయడానికి ఈ పరివర్తన కార్యక్రమం రూపొందించబడింది. రిసోర్స్ పర్సన్ ఇంటర్నేషనల్ ఈ ఎస్ ఎల్ ట్రైనర్ డాక్టర్ కేజీబీ .సంతోష్ కుమారి సెషన్ అధ్యాపకులకు వారి బోధనా పద్ధతుల్లో సజావుగా అనుసంధానించబడే వివిధ డిజిటల్ సాధనాలు మరియు ప్లాట్ ఫారమ్‌లను పరిచయం చేసింది. ఇంటరాక్టివ్ మరియు ఆకర్షణీయమైన ఆంగ్ల భాషా అభ్యాసం కోసం డిజిటల్ సాధనాలను ప్రభావితం చేసే వినూత్న బోధనా వ్యూహాలను అన్వేషించడానికి ఈ సెషన్ అధ్యాపకులకు సహాయపడింది.

ప్రాక్టికల్ అప్లికేషన్స్ నిజమైన తరగతి గదిలో డిజిటల్ టూల్స్ యొక్క ప్రయోగాత్మక శిక్షణ మరియు ఆచరణాత్మక అనువర్తనాలను అందించడానికి . డైట్ చైర్మన్ దాడి రత్నాకర్ ప్రారంభ సెషన్‌లో మాట్లాడుతూ మార్పు అనివార్యమని మరియు మారుతున్న పోకడలకు తమను తాము స్వీకరించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వైకుంట రావు మాట్లాడుతూ తమను తాము అన్వేషించడానికి సిగ్గుపడే వారందరికీ డిజిటల్ సాధనాలు ఉపయోగపడతాయని తెలియజేశారు.

బేసిక్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ హెచ్ ఓ డి డా.పవిత్ర, కెరీర్ గైడెన్స్ కోఆర్డినేటర్ పల్లా వెంకట మురళి, ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు.

# టెట్ పరీక్షల కోసం బ్రాహ్మణులకు ఉచిత శిక్షణ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** త్వరలో ఏపీ లో జరిగే మెగా డిఎస్సీ లో అర్హత పరీక్ష టెట్ కు హాజరయ్యే బ్రాహ్మణ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందిస్తున్నట్టు వైజాగ్ బ్రాహ్మిణ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కావూరు చరణ్ కుమార్ తెలిపారు.


ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం త్వరలో నిర్వహించే మెగా డీఎస్సీ పరీక్షలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. దీనిలో అర్హత కోసం టెట్ మరియు డీఎస్సీ (సెకండరీ గ్రేడ,స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగాలకు) నిర్వహించడం జరుగుతుంది. దీనికి హాజరయ్యే అర్హులైన బ్రాహ్మణ అభ్యర్థు లకు ఉచితంగా శిక్షణ ఏర్పాటు చేస్తున్నట్టు చరణ్ కుమార్ తెలియ చేశారు. అర్హులైన బ్రాహ్మణ అభ్యర్థుల నుంచి ఈ ఉచిత శిక్షణ కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు.

శిక్షణ కు వచ్చే అభ్యర్థులు తమ పదో తరగతి, టిటీసీ , లేదా బి ఈడి, డి ఈడి, ఆధార్, జీరాక్స్ ధృవ పత్రాలను సమర్పించాలని తెలిపారు.

రిజిస్ట్రేషన్, ఇతర వివరాల కోసం ఫోన్ నెంబర్లు 9962599790 ను గానీ, 9246625822 ను గానీ సంప్రదించవచ్చన్నారు.


ఓం నమో వేంకటేశాయ

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు



కంచి పరమాచార్య శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ మహాస్వామి వారు | బ్రహ్మర్షి శ్రీశ్రీశ్రీ 1011 బర్మాస్ దాదాజీ | మాస్టర్ సి.వి.వి. గారు | మాస్టర్ ఇ.కె.గారు | మాస్టర్ ఎమ్.ఆర్.ఎల్.రావు గారు

గురుపూర్ణిమ సందర్భముగా పరమ గురువుల దివ్యాశీస్సులతో



శ్రీ వేంకటేశ్వర వ్రతము మరియు శ్రీ వేంకటేశ్వర కళ్యాణము

సమన్వయ సరస్వతి, వాగ్దేవీ వరపుత్ర, వాచస్పతి

"బ్రహ్మ శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ" గారి ఆశీస్సులతో



తేది: 21-7-2024

ఉ: 8 నుండి మ : 1 వరకు శ్రీ వేంకటేశ్వర వ్రత కల్పము

సా: 6 నుండి శ్రీ వేంకటేశ్వర కళ్యాణము

కార్యక్రమముల వివరములు

సాయంత్రం 5 గంటల నుండి స్వామి వారికి

దీపాలంకరణ సేవ

అన్నమాచార్య కృతులతో నృత్య కైంకర్యం

అన్నమయ్య పదనీరాజనం

కార్యక్రమ వేదిక : భద్రం కమ్యూనిటీ హాల్, సెక్టార్-6, ఎం.వి.పి.కోలని, విశాఖపట్టణం.

ఋషిపీఠం సత్సంగం శాఖ, విశాఖపట్టణం

ఇట్లు శ్రీమతి కందాళ అరుణ గాయత్రి సెల్ : 9160885953

ఆహ్వాన సంఘం

శ్రీ డి.శ్రీనివాస్

శ్రీ వి.వి.ఆదినారాయణ మూర్తి

శ్రీ బి. కామేశ్వర రావు & శ్రీమతి సుజాత

శ్రీ కొటారి ఆనంద్ & శ్రీమతి సునీత

శ్రీవారి భక్తులకు ఉదయము, సాయంత్రము స్వామివారి అన్నప్రసాద వితరణ జరుగును.

ఈ భగవత్ కార్యక్రమంలో పాల్గొని గురుకృపకు, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి విశేషానుగ్రహమునకు పాత్రులుకండి.







శ్రీ గురుభ్యోనమః

సద్గురువులు బ్ర॥శ్రీ॥ సుసరాపు దుర్గా ప్రసాదశర్మ గారి ఆశీస్సులతో

వందే గురు పదద్వందఅవాఙ్మానస గోచరం

రక్త శుక్ల ప్రభామిశ్ర మతర్క్యం త్రైపురం మహః

శ్రీ భజే శ్రీచక్ర రాజస్థాం దక్షిణోత్తరయో సదా॥

శ్యామా వార్తాళీ సంసేవ్యాం॥ లలితాంబాం చతుర్భుజాం॥

శ్రీ రాజరాజేశ్వరీ దేవీ పీఠం

సాండి వీధి, చాపర గ్రామం, మెళియాపుట్టి మండలం, శ్రీకాకుళం జిల్లా - 532216

తేది 21-07-2024 ఆదివారం

శ్రీ గురు పౌర్ణమీ (వ్యాస పౌర్ణమీ)

ఆహ్వానము

మహాశయులారా!

మన భారతీయ సంప్రదాయ ప్రవర్తకులు, సర్వ పురాణేతిహాస వేద వాఙ్మయకర్తలు జ్ఞానదాతలు, బ్రహ్మవేత్తలు వేదవ్యాస, వాల్మీకి, దత్తాత్రేయ, శంకరాచార్య, కాళిదాసాది మన గురుదేవుల వరకు - ఉన్న గురువులను సంస్మరించుట మన కర్తవ్యము మరియు యీ దినం స్వగురువులకు, గురుతుల్యులగువారికి, తాంబూల ఫల వస్త్ర దక్షిణలతో సంతోషపెట్టి, వారు ఇచ్చిన జ్ఞానబోధను ఆశీస్సులను పొందగోరు చున్నాము.

కార్యక్రమం

స్వస్తిశ్రీ చాంద్రమాన క్రోధి నామసంవత్సర ఆషాఢ శుద్ధ పౌర్ణమీ ఆదివారం అనగా తేది 21-07-2024

ఉదయం గం॥8-00ల నుండి మధ్యాహ్నం గం॥12-00ల వరకు

శ్రీ గురు సంస్మరణం: శ్రీ గురుపాదుకా అర్చన, అభిషేకం, హారతి మరియు సమారాధన

సన్మానాలు-సత్కారాలు:

సన్మాన గ్రహీత:

శ్రీకాకుళం జిల్లా, పాత టెక్కలి గ్రామ వాస్తవ్యులు, నందిగాం గ్రామ పురోహితులు గా పేరుగాంచిన వేదమూర్తులైన కీ॥శే॥ బ్ర॥శ్రీ॥ రేజేటి వేంకట నరసింహమూర్తి, అమ్మలమ్మ ల సుపుత్రుడుగా చుట్టు ప్రక్కల పద్దెనిమిది గ్రామాలకు నిత్యము హితము కోరుతూ జ్యోతిష్యంలో ఎం.ఎ., పట్టభద్రుడై, ఇటు ముహూర్తం, పౌరోహిత్యము నందు, చలనచిత్ర, బుల్లితెర (టీ.వీ.) నటనలోనూ, జాతీయ స్థాయిలో అనేక నాటక పరిషత్తులలో ఎందరినో మెప్పించి అనేక అవార్డులను తన స్వంతం చేసుకున్న ఆదర్శ మూర్తి, అజాతశత్రువు, బహుముఖ ప్రజ్ఞాశాలి

వేదమూర్తులైన బ్ర॥శ్రీ రేజేటి నీలకంఠ సత్యనారాయణ మూర్తి శర్మ (బోసుబాబు) మరియు వారి సతీమణి శ్రీమతి నాగమణి దంపతులకు ఆత్మీయ సత్కారము....

శ్రీ రాజరాజేశ్వరీ దేవీ పీఠంలో

పరసుఖానందనాథదీక్షానామధేయులు

బ్రహ్మశ్రీ వనమాలి వేంకటరమణమూర్తి శర్మ మరియు సోదరులు

శిష్యబృందంచే జరుపుదురు. గాన భక్తులు - ఉపాసకులు - అభిమానులు అందరూ విచ్చేసి శ్రీదేవీ, గురుదేవులను దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించి గురుదేవుల యొక్క ఆశీస్సులు పొందగోరుచున్నాము.

సెల్: 8897341776, 9492141776, 9492719122

ఇట్లు శ్రీ రాజరాజేశ్వరీ దేవీ పీఠం శిష్యబృందం, సాండి వీధి, చాపర.


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.Ravi Kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.